జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 3 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆ అణుబాంబును పేల్చనివ్వండి



- రాహుల్‌కు రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్
- తనవద్ద అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ అన్నారు.
- గతంలో భూకంపం అంటూ హెచ్చరికలు చేశారు
- కానీ తర్వాత అది తుస్సుమంది

## దేవగౌడ మనవడికి జీవితఖైదు



- పని మనిషిపై అత్యాచార కేసులో బెంగళూరు ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే.
- ప్రజ్వల్‌కు జీవిత ఖైదుతో పాటు రూ. 5 లక్షలు జరిమానా
- బాధితురాలికి రూ.7 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.
- అత్యాచారం చేసి బెదిరించాడని గతేడాది మహిళ ఫిర్యాదు



## నేను రాజును కాను.. కావాలనుకోవడం లేదు

- రాహుల్ గాంధీ వ్యాఖ్యలు..
- దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయింది
- 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది
- దాదాపు 70 నుంచి వంద స్థానాల్లో రిగ్గింగ్ జరిగి ఉండవచ్చు



### దేశంలో నీటి కొరత లేదు..

## నిర్వహణే సమస్య

- ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోంది
- షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుంది
- "ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం.
- కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం.

**మంగళగిరి**

దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. - మిగతా3లో

# ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలి



- అన్నదాత సుఖీభవ పథకం నిధులు రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేలు జమ
- రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి
- మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం.

**దర్శి**

రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. శనివారం పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి... కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..

- ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది దర్శనం
- జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి
- పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి.
- ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా



## మహాదేవుని ఆశీస్సులతో 'పహల్గామ్'పై ప్రతీకారం

- ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మహాశివుని పాదాలకు అంకితమిస్తున్నాను'
- 'ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారి కాశీకి వచ్చాను
- ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్‌లో ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు దారుణంగా హత్యకు గురయ్యారు.
- బాధిత కుటుంబాలకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని నేను కాశీ విశ్వనాథుణ్ణి ప్రార్థించాను'

### కూటమి వెన్నుపోటు.. అన్నదాత సుఖీభవలో

## మరో మోసం



- 26వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు ఊదరగొట్టి.. ఎన్నికలైన 14 నెలల తర్వాత ప్రజలను మోసం చేసే కార్యక్రమం ప్రారంభించారు.
- రైతులను నట్టేట ముంచి 20వేలకు మాత్రమే పరిమితం చేసింది
- ఐదేళ్లలో వైఎస్ జగన్ రైతులకు 67,500 అందించారు
- తల్లికి వందనం కోతలు లేకుండా ఇస్తామని చెప్పి 13వేలు ఇచ్చారు.

**తూర్పుగోదావరి**

ఏపీలో కూటమి ప్రభుత్వం మరో వెన్నుపోటు రాజకీయానికి తెర తీసిందన్నారు మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు. రాష్ట్రంలో ఏడు లక్షల మందికి అన్నదాత సుఖీభవ ఎగొట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచి 20 వేలకు మాత్రమే పరిమితం చేసిందని విమర్శలు చేశారు. మాజీ మంత్రి - మిగతా3లో

### దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన

# కార్యక్రమానికి ఏపీ వేదికైంది



- ఆనాడు వాజ్‌పేయి ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారు
- ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందింది
- ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది
- ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు పెరిగింది
- అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లును నిర్మిస్తున్నారు.
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి**

ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజ్‌పేయి ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారని.. ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "ఇవాళ ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకున్నాం. ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది. ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు పెరిగింది. అడవితల్లి - మిగతా3లో



### 'ఆపరేషన్ అఖల్'లో

## ఉగ్రవాది హతం

- పాక్ ఉగ్రవాదల ఏరివేతకు భారత్ నడుంబిగించింది
- నిఘా వర్గాల సమాచారం ఆధారంగా దక్షిణ కశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు కార్డన్ సెర్చ్ ఆపరేషన్
- ఇప్పటివరకు భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయని వెల్లడి

## పారిశ్రామికవేత్తలపై దాదాగిరి.. అభివృద్ధికి అడ్డంకిగా మారుతోంది

### ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో

## బిగ్‌బాస్ అరెస్ట్ ఖాయం

- తమ ప్రభుత్వంలో సూపర్ సిక్స్‌తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం
- అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పథకాలకు రూ.50,000ల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- గత జగన్ ప్రభుత్వంలో రూ.1000లు పింఛన్ పెంచడానికే ఐదేళ్లు పట్టింది
- తమ ప్రభుత్వం ఎక్కడ హామీలు అమలు చేయలేదో చెప్పాలి



# ఆ అణుబాంబును పేల్చనివ్వండి

ఇంటర్నెట్‌డెస్క్: ఎన్నికల సంఘం, భాజపాపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన తీవ్రవ్యాఖ్యలపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఆ అణుబాంబును పేల్చనివ్వండని వ్యాఖ్యానించారు. "తనవద్ద అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ అన్నారు. అయితే ఆయన దానిని వెంటనే పేల్చాలి. అది పేలేటప్పుడు దానివల్ల తనకు హాని కలగకుండా చూసుకోవాలి. గతంలో భూకంపం అంటూ హెచ్చరికలు చేశారు. కానీ తర్వాత అది తుస్సుమంది" అని కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగబద్ధమైన సంస్థ (ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి)పై ఇలాంటి ప్రకటనలు చేయడం ప్రతిపక్ష నేతకు తగదని మండిపడ్డారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ నేడు విడుదల చేసింది. అయితే, ఈ ప్రక్రియను ముందు నుంచీ వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్ ఎంపీ



రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటినుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఈసీ గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటం బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు" అని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. మరో సందర్భంలో దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని రాహుల్ అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. మరో 15 సీట్లు రాకపోయుంటే మోదీ ప్రధాని కాకపోయేవారని పేర్కొన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# దేవగౌడ మనవడికి జీవితఖైదు

**బెంగళూరు:** లైంగిక దాడి కేసులో కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. పని మనిషిపై అత్యాచార కేసులో బెంగళూరు ప్రజా ప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. ఈ కేసులో శనివారం శిక్షను ఖరారు చేసింది. ప్రజ్వల్‌కు జీవిత ఖైదుతో పాటు రూ. 5 లక్షలు జరిమానాను కోర్టు విధించింది. అలాగే.. బాధితురాలికి రూ.7 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. అత్యాచారం చేసి బెదిరించాడని గతేడాది మహిళ ఫిర్యాదు చేసింది. 26 మంది సాక్షులను విచారించిన కోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజ్వల్ రేవణ్ణ మాజీ ప్రధాని దేవగౌడ మనవడు. మాజీ మంత్రి రేవణ్ణ తనయుడు. 2019లో హసన్ నుంచి జేడీఎస్ తరఫున లోక్‌సభ ఎంపీగా నెగ్గారు. కిందటి ఏడాది లోక్‌సభ ఎన్నికల ముందు వెలుగు చూసిన హసన్ సెక్స్ స్కాండల్ దేశవ్యాప్తంగా దుమారం రేపింది. 2021 కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో తన ఫామ్‌హౌజ్‌లో పని చేసే మహిళపై(48) మూడుసార్లు



అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ ఘాతుకాన్ని వీడియో తీసి ఆమెను బెదిరించాడన్నది ఈ కేసు. ప్రజ్వల్ రేవణ్ణ.. మాజీ ప్రధాని దేవగౌడ మనవడు. మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ తనయుడు. 2015లో జేడీఎస్‌లో చేరి.. 2019 ఎన్నికల్లో హసన్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆ దఫా పార్లమెంట్‌లో.. మూడో అత్యంత పిన్నవయసున్న ఎంపీగా ఘనత సాధించాడు. అయితే 2023లో అఫిడవిట్‌లో లోపాల కారణంగా(రూ.24 కోట్ల లెక్కను చూపించకపోవడం) కర్ణాటక హైకోర్టు ఆయన ఎంపీ ఎన్నికల చెల్లదంటూ తీర్పు ఇచ్చింది. లైంగిక దాడి కేసు నేపథ్యంలో జేడీఎస్ ఆయన్ని సస్పెండ్ చేసింది. పని మనిషిపై అత్యాచారం ఘటన మాత్రమే కాదు.. ప్రజ్వల్‌పై అశ్లీల వీడియోల కేసులు నమోదు అయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ వీడియోలు వెలుగులోకి రావడం కలకలం రేపింది. హసన్‌లోని ఫామ్‌హౌజ్ నుంచి 2,900 వీడియోలు ఉన్న పెన్‌డ్రైవ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకోవడం తీవ్రకలకలం రేపింది. ఇందుకుగానూ ప్రజ్వల్‌పై మూడు కేసులు నమోదు కాగా.. వాటిని సీఐడీ ఆధ్వర్యంలో సిట్ విచారణ జరుపుతోంది. ఇందులో స్వయంగా ప్రజ్వల్ చాలావరకు వీడియోలను చిత్రీకరించినట్లు అభియోగాల్లో దర్యాప్తు అధికారులు పేర్కొనడం గమనార్హం.

# నేను రాజును కాను.. కావాలనుకోవడం లేదు..

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం యాన్యువల్ లీగల్ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాహుల్ ప్రసంగం సభలో ఆయన మద్దతుదారులు నినదించారు. 'ఇస్ దేశ్ కా రాజా కైసా హో.. రాహుల్ గాంధీ జైసా హో' అని పలువురు నినదించగా దానికి రాహుల్ గాంధీ స్పందిస్తూ.. తాను రాజును కాదని.. కావాలని అనుకోవడం లేదన్నారు. అయినా పలువురు అలాగే నినాదాలు చేశారు. తాను రాజుగా మారాలని కూడా కోరుకోవడం లేదని.. తాను రాజును వ్యతిరేకిస్తున్నానని.. నేను ఆ భావనకు కూడా వ్యతిరేకినన్నారు. రాహుల్ గాంధీ గతంలో ప్రధానిని ఉద్దేశించి 'రాజు'గా అభివర్ణిస్తూ ప్రజల గొంతుక వినడం లేదంటూ ఆరోపించారు.
'రాజ్యాంగ సవాళ్లు : దృక్కోణాలు, మార్గాలు' అనే థీమ్ వనివారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో లీగల్ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి విమర్శలు గుప్పించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయిందని మండిపడ్డారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని.. దాదాపు 70 నుంచి వంద స్థానాల్లో రిగ్గింగ్ జరిగి ఉండవచ్చన్నారు.



ఒకవేళ 15 సీట్లలోనే రిగ్గింగ్ జరిగి ఉంటే మోదీకి ప్రధానిగా అవకాశమే లభించేది కాదన్నారు. స్వల్ప మెజారిటీతో మోదీ ప్రధాని పీఠాన్ని అలంకరించారన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంకా తక్కువగా సీట్లు వచ్చి ఉంటే ఆయన ప్రధాని పీఠం వరకు వెళ్లేవారు కాదన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని ఒక అసెంబ్లీ స్థానంలో ఉన్న ఓటర్ల ఫొటోలు, పేర్లను తమ పార్టీ తనిఖీ చేయగా మొత్తం 6.5 లక్షల ఓటర్లలోని 1.5 లక్షలలో ఓటర్లు నకిలీయేనని తేలిందని రాహుల్ తెలిపారు. ఈ సమాచారాన్ని కాంగ్రెస్ విడుదల చేశాక ఎన్నికల వ్యవస్థలో ప్రకంపనలు రావడాన్ని అందరూ చూస్తారన్నారు. ఆటం బాంబులా కుదిపేస్తుందన్న ఆయన.. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం కొందరి హస్తాల్లోకి వెళ్లిపోయిందని, దాని ఉనికే ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. గతంలో తగిన సాక్ష్యాధారాలు లేక ఈ అంశంపై మాట్లాడలేకపోయేవాడినన్నారు. తమ చేతిలో ప్రస్తుతం వందశాతం సాక్ష్యాలు ఉన్నాయని.. అదే ధీమాతో ప్రస్తుతం మాట్లాడుతున్నానన్నారు. తాను లోక్‌సభ ఎన్నికల రిగ్గింగ్‌కు సంబంధించిన ఆధారాలను చూపిస్తే, కొందరు సంభ్రమాశ్చర్యాలకు గురవుతున్నారని.. అదెలా సాధ్యమైందని ప్రశ్నిస్తున్నారన్నారు. కానీ, అది సాధ్యమేనని.. నిజంగానే జరుగుతోందన్నారు. 2014 నుంచే తనకు అనుమానంగా ఉందన్నారు. అప్పటి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల విషయంలోనూ సందేహాలు ఉన్నాయన్నారు. పూర్తిగా మెజారిటీతో కొందరికి వచ్చినా ఏకపక్ష విజయాలు తనలో అనుమానాలు పెంచాయన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోనైతే కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ సీటు రాలేదని.. ఆయా ఆ ఫలితాలు తనను ఆశ్చర్యపరిచాయన్నారు.

## 'ఆపరేషన్ అఖల్'లో ఉగ్రవాది హతం



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాక్ ఉగ్రవాదల ఏరివేతకు భారత్ నడుంబిగించింది. తాజాగా కుల్గామ్ జిల్లాలో ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక ఉగ్రవాది మృతి చెందాడని రక్షణశాఖ అధికారులు తెలిపారు. ఉగ్రవాదులకు సంబంధించి అందిన నిఘా వర్గాల సమాచారం ఆధారంగా దక్షిణ కశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ నేపథ్యంలోనే ఒక ఉగ్రవాది హతమయ్యాడని పోలీసు అధికారి ఒకరు తెలిపారు. రాత్రిపూట అడపాదడపా కాల్పులు కొనసాగాయని, అప్రమత్తమైన దళాలు దాడులను కొనసాగిస్తూ, ఉగ్రవాదులకు ఉచ్చు బిగించాయి. ఇప్పటివరకు భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయని భారత సైన్యంలోని చినార్ కార్ప్స్ 'ఆపరేషన్ అఖల్'కు సంబంధించిన తాజా విజయాన్ని వెల్లడించింది. కుల్గామ్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఉగ్రవాదుల ఉనికికి సంబంధించిన నిఘా సమాచారం అందిన వెంటనే భద్రతా దళాలు తమ ఆపరేషన్ ప్రారంభించాయి. అడవుల్లో దాక్కున్న ఉగ్రవాదులపై కాల్పులు జరిపాయి. జమ్మూలోని పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) సమీపంలో దీనికి ముందు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు చొరబాటు యత్నంలో హతమయ్యారు. ఈ ఘటన అనంతరం దేగ్వార్ సెక్టార్‌లోని కల్సియన్-గుల్పూర్ ప్రాంతంలో తాజా ఆపరేషన్ ప్రారంభమైంది. 'ఆపరేషన్ మహాదేవ్'లో భారత సైనిక దళాలు జూలై 28న శ్రీనగర్ శివార్లలోని హర్వాన్ సమీపంలోని లిద్వాస్ అడవిలో ముగ్గురు పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టాయి.

## పారిశ్రామికవేత్తలపై దాదాగిరి..
## అభివృద్ధికి అడ్డంకిగా మారుతోంది: సీఎం ఫడ్నవీస్



ముంబై: మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పారిశ్రామికవేత్తలపై దాదాగిరి పెరుగుతున్నదని అన్నారు. దీంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నదని ఆరోపించారు. పూణే మెట్రోపాలిటన్ రీజియన్ గ్రోత్ హబ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. పుణే అభివృద్ధికి 'దాదాగిరి' అతిపెద్ద అడ్డంకి అని అన్నారు. పరిశ్రమలపై ఒత్తిడి తీసుకురావడానికి లేదా కాంట్రాక్టులు ఇవ్వడానికి కొన్ని శక్తులు దాదాగిరి, బెదిరింపు వంటి చర్యలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. 'నేడు, కొంతమంది తాము సిఫార్సు చేసిన అభ్యర్థులను నియమించుకోవాలని, తమ నుంచి ముడి పదార్థాలను కొనుగోలు చేయాలని, తమ వారికి మాత్రమే కాంట్రాక్టులను కేటాయించాలని పరిశ్రమలపై ఒత్తిడి చేస్తున్నారు. ఈ రకమైన జోక్యం పూణే పురోగతికి ప్రధాన అడ్డంకిగా మారింది' అని అన్నారు. కాగా, ఈ బెదిరింపు మనస్తత్వాన్ని నిర్మూలించకపోతే, మహారాష్ట్రలో రెండవ అతిపెద్ద నగరం, దేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాలలో ఒకటైన పూణే దాని నిజమైన అభివృద్ధి సామర్థ్యాన్ని సాధించలేదని ఫడ్నవీస్ తెలిపారు. పెట్టుబడిదారుల స్వేచ్ఛ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ స్థాయిలో ఇబ్బంది లేని వాతావరణాన్ని నిర్ధారించడం సరిపోదని అన్నారు. విస్తృత సామాజిక, రాజకీయ, పర్యావరణ వ్యవస్థలన్నీ వ్యాపారాలకు అనుకూలంగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే స్థానికంగా రాజకీయ బలం ఉన్న ఏక్‌నాథ్ షిండే శివసేన వర్గం లేదా ఎంఎన్ఎస్ దాడుల గురించి ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారా అన్నది అర్థం కాలేదు.

## 8 పెళ్లిళ్లు పూర్తి... 9 మ్యారేజ్ బ్రేక్

**ముంబై :** పెళ్లికాని దనవంతులే ఆమె టార్గెట్, మ్యాట్రిమోనీ, షాడీడాట్‌కామ్ వంటి వెబ్‌సైట్ల నుంచి ధనికులైన పెళ్లికాని వ్యక్తుల వివరాలు సేకరించి వాళ్లకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో రిక్వెస్ట్‌లు పెట్టి వారితో పరిచయం పెంచుకుంటుంది. అలా వాళ్లతో మెల్లగా మాటలు కలిపి తన మాయలోకి దించుతుంది. కొన్ని సమస్యల కారణంగా తన భర్తతో విడాకులు తీసుకోవాల్సి వచ్చిందని, తన కు ఒక బిడ్డ ఉందని చెప్పి వాళ్లకు మానసికంగా దగ్గరవుతుంది. ఇలానే వాళ్లను ప్రేమలోకి దించి దాన్ని పెళ్లి వరకు తీసుకెళ్తుంది. ఇలానే దాదాపు 8 మందిని పెళ్లాడింది. తొమ్మిదో పెళ్లి కోసం సిద్ధమవుతూ పోలీసులకు చిక్కింది. ఈ ఘటన మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌పూర్‌కు చెందిన సమీరా ఫాతిమా అనే ఈ మహిళ మొదట్లో ఉపాధ్యాయినిగా పనిచేస్తూ జీవనం సాగించేది. ఈజీ మనీ ఫాస్ట్ లైఫ్‌కు అలవాటు పడిన ఈమే సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించేందుకు ఈ అక్రమ మార్గాలను ఎంచుకుంది. అనుకున్న ప్రకారం పెళ్లికాని ధనవంతులకు వలవేసి వాళ్లను పెళ్లి చేసుకొని కొన్ని రోజులు కాపురం చేశాక.. పథకం ప్రకారం తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. అందుకు పెళ్లి చేసుకున్న వ్యక్తులు నిరాకరిస్తే వాళ్లను బెదిరించేందుకు ఈమెకు ఒక గ్యాంగ్ కూడా ఉంది. ఇలా ఇప్పటి వరకు సుమారు 8 మందిని పెళ్లాడి వాళ్ల నుంచి డబ్బులు కాజేసింది.అయితే ఇలా మోసపోయిన ఆమె మాజీ భర్త ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదురు మహిళ తన నుంచి రూ.50లక్షలు బెదిరించి బలవంతంగా వసూలు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో ఆమె అసలు భాగోతం బయటపడింది. దీంతో ఈ గత జులై 29వ తేదీన ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా...

**లక్నో :** భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమి) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది. గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు. ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.ఖ

## మహాదేవుని ఆశీస్సులతో 'పహల్గామ్'పై ప్రతీకారం



**వారణాసి:** 'ఆ మహాదేవుని ఆశీస్సులతో పహల్గామ్ దాడిపై ప్రతీకారం తీర్చుకున్నాం. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మహాశివుని పాదాలకు అంకితమిస్తున్నాను' అని ప్రధాని మోదీ వారణాసి పర్యటనలో పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యాటకం, పట్టణాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం తదితర కీలక రంగాల విస్తరణకు ఉద్దేశించిన ప్రాజెక్టులను యూపీలోని వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. శనివారం ఉదయం 11 గంటలకు ప్రదాని మోదీ వారణాసిలో అడుగుపెట్టారు. అనంతరం దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ 'ఆపరేషన్ సిందూర్ తర్వాత మొదటిసారి కాశీకి వచ్చాను. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్‌లో ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు దారుణంగా హత్యకు గురయ్యారు. బాధిత కుటుంబాల వేదన నా హృదయాన్ని ద్రవింపజేసింది. బాధిత కుటుంబాలకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని నేను కాశీ విశ్వనాథుణ్ణి ప్రార్థించాను' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని.. కిసాన్ సమ్మాన్ నిధి 20వ వాయిదాను 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు. దాదాపు రూ.2200 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఉత్తరప్రదేశ్ చేరుకున్న ప్రధాని మోదీని సీఎం యోగి ఆదిత్యనాథ్ సత్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పదవిలో ఉంటూ వారణాసిని 51వ సారి సందర్శించారు. ఆయన నగరంలో దాదాపు మూడు గంటల పాటు ఉండనున్నారు. కిసాన్ నిధిని ప్రదాని మోదీ వారణాసి నుండి రైతులకు పంపిణీ చేయడం ఇది రెండవసారి. ఈరోజు ప్రధాని మోదీ రామ్‌కుండ్, మందాకిని, శంకుల్ధార, ఇతర ప్రాంతాలతో సహా వివిధ కుండ్‌లలో నీటి శుద్ధి, నిర్వహణ పనులకు పునాది రాయి వేయనున్నారు. జల్ జీవన్ మిషన్ కింద 47 గ్రామీణ తాగునీటి పథకాలను ప్రారంభించనున్నారు. 'కాశీ సంసద్ ప్రతియోగిత' కింద స్కెచింగ్ పోటీ, పెయింటింగ్ పోటీ, ఫోటోగ్రఫీ పోటీ పోటీల కోసం రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. పండిట్ మదన్ మోహన్ మాలవ్య క్యాన్సర్ సెంటర్, హోమి భాభా క్యాన్సర్ హాస్పిటల్‌లో రోబోటిక్ సర్జరీ సెంటర్‌లకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారు. ప్రధాని మోదీ ఈ పర్యటనకు ముందు ట్విట్టర్‌లో 'ఆగస్టు 2వ తేదీ కాశీలోని నా కుటుంబ సభ్యులకు చాలా ప్రత్యేకమైన రోజు. రేపు ఉదయం 11 గంటలకు, విద్య, ఆరోగ్యం, క్రీడలు, పర్యాటకం, కనెక్టివిటీకి సంబంధించిన పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నాను. అలాగే పీఎం పీఎం కిసాన్ పథకం 20వ విడత నిధులను విడుదల చేయనున్నాను' అని పేర్కొన్నారు.

## అమర్‌నాథ్ యాత్ర నిలిపివేత..

రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ వర్షాలకు అమర్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను ఆగస్టు 3 వరకూ నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి శుక్రవారం ప్రకటించారు. పహల్గాం, బల్తాల్ ఉంగా భక్తులను అనుమతించట్లేదని వెల్లడించారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారికి నిర్వహణ అవసరం కావడంతో ఆ మార్గాన్ని మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది జులై 2న ప్రారంభమైన ఈ యాత్ర 38 రోజులపాటు సాగనుంది. ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజున ముగియనుంది. యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4.10 లక్షల మంది మంచు లింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది

-మొదటిపేజీ తరువాయి

బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లను నిర్మిస్తున్నారు. 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు. డోలీ మోతలు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. మెరుగైన రోడ్లపైనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కూల్చితవేల ప్రభుత్వం, రోడ్లు వేయని ప్రభుత్వాన్ని చూశాం. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం బలంగా ఉండాలి" అని అన్నారు. "కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైతే.. ప్రతీ గ్రామంలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులు నిర్మిస్తోంది. కూటమి ఐక్యతను దెబ్బతీసే కుట్రలన్నింటినీ ఐక్యతతో ఛేదిద్దాం. కూటమి నాయకుల మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలు వచ్చినా.. పరిష్కరించుకుని కలసికట్టుగా ముందుకు సాగుదాం. అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. ఇవాళ దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది. సుస్థిర ఆర్థికాభివృద్ధితో దేశం ముందుకెళ్తోంది. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు ప్రధాన ఆయుధం మౌలిక వసతుల కల్పన. హైవే మాన్ ఆఫ్ ఇండియాగా గడ్కరీ జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ.. ఈ ముగ్గురి విజన్‌తో దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయి" అని పవన్ అన్నారు.

కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు..

కూటమిలో ఉన్న మూడు పార్టీల్లోని నేతలు, కార్యకర్తలకు చిన్నచిన్న పొరపచ్చాలు ఉన్నా.. మీ స్థాయిలోనే పరిష్కరించుకొని ముందుకెళ్లాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. మన కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి వైసీపీ నేతలు ఎంతో ప్రయత్నం చేస్తారని.. మనం జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అభివృద్ధిలో వెనుకబడ్డ ఆంధ్రప్రదేశ్ తిరిగి ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు. కనీసం 15 సంవత్సరాలు ఈ కూటమి చాలా బలంగా ఉండాలని ఉద్ఘాటించారు. తమ ఈ ప్రయత్నం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని నొక్కిచెప్పారు. ఈరోజు రోడ్లు వేయడమే కాదని.. ఇది భారత భవిష్యత్తుకు బలమైన పునాదని పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ఈ దేశ ప్రగతికి చిహ్నాలు రవాణా మార్గాలని నొక్కిచెప్పారు. గోల్డెన్ క్వార్డలేటర్ ద్వారా రహదారులు దేశ దశదిశను దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయి మార్చారని కొనియాడారు. భారతదేశం ఎదుగుదలకు అసలైన బలం మౌలిక వసతులని.. దీనికి ప్రధాన కారణం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అని ఉద్ఘాటించారు. 2014లో దేశంలో జాతీయ రహదారులు 91 వేల కిలోమీటర్లు ఉండగా.. ఇప్పుడు లక్షా 40వేల కిలోమీటర్లకు చేరిందని చెప్పుకొచ్చారు. నిర్మాణ వేగం మూడు రెట్లు, బడ్జెట్ ఆరురెట్లు పెరిగిందని వివరించారు. అందుకే గడ్కరీని హైవే మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారని ప్రశంసించారు పవన్ కల్యాణ్. గత జగన్ ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం నుంచి సహకారం వచ్చినా సరైన విధంగా స్పందించలేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.550కోట్లు ఇస్తే ఏపీ ప్రభుత్వం రూ.50కోట్లు ఇచ్చి రోడ్లు వేశామని వెల్లడించారు. రవాణా లేని ఏజెన్సీ ప్రాంతాలను రోడ్లతో కలుపుతున్నామని.. అక్కడ డోలీ మోతలు లేకుండా చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.50 కోట్లు ఇవ్వడంతో రూ.1000 కోట్లతో రోడ్లు వేయగలిగామని చెప్పుకొచ్చారు. అటవీ అనుమతుల తోనే రోడ్లకు ప్రణాళికలు వేసి ముందుకు తీసుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. గత జగన్ ప్రభుత్వాన్ని చూశామని.. కూల్చివేతలతో ఆ ప్రభుత్వం మొదలైందని.. కనీసం రోడ్లు కూడా వేయలేదని, రహదారులపై గుంతలు పూడ్చలేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు రహదారులు, హైవేలు నిర్మిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# లిక్కర్ లింక్స్ విజయవాడ టూ దుబాయ్.., వయా ముంబై



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ను దర్యాప్తు చేస్తున్న సిట్ బృందం దుబాయ్, ముంబైలకూ వెళ్లినట్లుగా తెలుస్తోంది. దుబాయ్ లో లిక్కర్ స్కామ్ నిందితులు షెల్టర్ తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి పెద్ద ఎత్తున మనీ లాండరింగ్ చేసినట్లుగా గుర్తించారు. వాటి ఆధారాలతో పాటు అక్కడ నిందితులు ఏం చేస్తున్నారో పూర్తి సమాచారం తెలుసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో షెల్ కంపెనీల ద్వారా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా గుర్తించారు. ఆ షెల్ కంపెనీల ఆచూకీ, డైరక్టర్ల వివరాలు.. వాటి గురించి పూర్తి సమాచారం సేకరించేందుకు ఓ టీం ముంబై వెళ్లింది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో మొత్తం నగదు చెలామణి గుట్టును సిట్ టీములు బయటకు లాగుతున్నాయి. మరో వైపు దర్యాప్తు కీలక దశకు చేరుకోవడంతో.. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు..సిట్ దర్యాప్తు బృందం పురోగతిని వివరించింది. తాజాగా బయటపడిన ఆధారాలు.. ఇంకా సోదాలు చేయాల్సిన ప్రాంతాలతో పాటు..మరో పది రోజుల్లో దాఖలు చేయాల్సిన అదనపు చార్జిషీటు గురించి కూడా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరో నలుగురు పాత్ర బయటపడిందని.. వారిపై పక్కా ఆధారాలు ఉన్నాయని వారిని ఈ స్కామ్‌లో బలంగా చూపిస్తూ అదనపు చార్జిషీటు దాఖలుచేయాల్సిన అంశంపై చర్చించారు. ఈ అంశంలో ఎలాంటి చిన్న ఆధారాన్ని వదిలి పెట్టకుండా దర్యాప్తు చేయాలని.. సూత్రధారుల్ని కూడా అరెస్టు చేయాలని భావిస్తున్నారు. మరో పది రోజుల్లో దాఖలు చేయబోతున్న అదనపు చార్జిషీట్ లో ఉండబోయే నలుగురు కీలక వ్యక్తులు ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేరు ఎక్కువగా ప్రచారంలోకి వస్తోంది. కారణం ఏదైనా లిక్కర్ స్కామ్ పై ఆయన ఎక్కువగా మాట్లాడటం లేదు. చాలా మంది వైసీపీ నేతలు జైలుకెళు న్నారు. వారిని జగన్ వెళ్లి పరామర్శిస్తున్నారు కానీ లిక్కర్ కేసులో అరెస్టు అయిన వారిని మాత్రం పరామర్శించేందుకు వెళ్లడం లేదు. తనకు అత్యంత సన్నిహితులు అయిన మిథున్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి లాంటి వాళ్లు అరెస్టు అయినా వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లకపోవడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. ఈ లిక్కర్ కేసులో తన పేరు కూడా వినిపిస్తుండటం వల్లనే జగన్ వెళ్లడం లేదని చెబుతున్నారు. జగన్ అరెస్టు ప్రచారం కారమంగా ఇప్పటికే తన లీగల్ టీమ్ ను అప్రమత్తం చేసినట్లుగా తెలుస్తోంది. చార్జిషీటులో ఇప్పటికే తనపేరు ప్రస్తావించారు. కానీ ఇంకా నిందితుడిగా చేర్చలేదు. ఇలా నిందితుడిగా చేర్చిన వెంటనే ముందస్తు బెయిల్ పిటిషన్లు.. క్వాష్ పిటిషన్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లుగా చెబుతున్నారు. జగన్ ను నిందితుడిగా చేర్చినా అరెస్టు చేసే అవకాశాలు ఉండవు. ఇతర నిందితులకు.. అన్ని రకాల న్యాయపరమైన అవకాశాలు కల్పించినట్లే జగన్ కూడా సుప్రీంకోర్టు వరకూ వెళ్లే అవకాశాలు కల్పించిన తర్వాతనే అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తంగా వచ్చే పది రోజుల్లో.. లిక్కర్ స్కామ్‌లో సంచలన పరిణామాలు ఉండబోతున్నాయని ఏపీలో గట్టిగా ప్రచారం జరుగుతోంది.

**కసిరెడ్డి కంటతడి**

పీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి కోర్టులో సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ ఫాం హౌస్ లో దొరికిన నగదుకు తనకు సంబంధం లేదని, కావాలని తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వెంటనే న్యాయస్థానం ఆ దొరికిన కరెన్సీ నోట్ల నెంబర్లను నోట్ చేయాలని కూడా రాజ్ కేసిరెడ్డి చెప్పారు. విజయవాడ న్యాయమూర్తి ఎదుట రాజ్ కేసిరెడ్డి కంటతడి పెట్టుకన్నారు. తనది కాని డబ్బును తనదేనంటూ సిట్ అధికారులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు సంబంధం లేకపోయినా తనకు అంటగట్టే ప్రయత్నం చేస్తూ తనకు బెయిల్ రాకుండా చేసేందుకు సిట్ అధికారులు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఈ రకమైన ఆరోపణలకు దిగుతున్నారని కూడా రాజ్ కేసిరెడ్డి న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. దీంతో న్యాయమూర్తి వెంటనే ఆ నోట్లకు సంబంధించి వీడియోలు, ఫొటోలు తీయాలని సిట్ అధికారులను ఆదేశించారు.

# ఉత్తరాంధ్ర వెలుగులు.

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ విమానాశ్రయానికి ముహూర్తం ఖరారయింది. 2026లోనే ఈ విమానాశ్రయం నుంచి విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రిగా ఇదే ప్రాంతానికి చెందిన యువ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటంతో ఇక ఈ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి అధికారులు రేయింబవళ్లూ కష్టపడుతున్నారు. మంత్రి ఇలాకాలో అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేసి వీలయితే ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రారంభించాలన్న ఆలోచనలో ఉన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి. అయితే విశాఖపట్నం ఎయిర్ పోర్టు కు ప్రత్యామ్నాయంగా ఈ భోగాపురం విమానాశ్రయం రూపుదిద్దుకోవడం, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా మారడంతో విమానల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశముంది. ఇతరదేశాలకు వెళ్లాలంటే ప్రస్తుతం హైదరాబాద్, ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరుకు వచ్చివెళ్లాల్సిఉంది.కానీ ఇకపై ఈ విమానాశ్రయం నుంచి రద్దీని బట్టి నేరుగా ఇతరదేశాలకు విమానాలను ప్రయివేటు సంస్థలు నడిపే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు.దీనివల్లసమయం తగ్గడంతో పాటు ప్రయాణ ఖర్చు కూడా తగ్గుతుందని చెబుతున్నారు. ఇక భోగాపురం విమానాశ్రయం పనులు వేగంగా పూర్తి కావస్తుండటంతో ఆచుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి... అక్కడ భూములు కొనుగోలు చేయలేని పరిస్థితి. అనేక రియల్ ఎస్టేట్ సంస్థలు



వెలిశాయి. వెంచర్లు వేయడంతో చకచక అమ్ముడుపోయాయి. దీంతో పాటు తే భోగాపురం విమానాశ్రయం రాకతో చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అంతే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఏపీ స్కూబా డైవింగ్ సంస్థకు చింతపల్లి తీరంలో టూరిజం కాటేజీలను కేటాయించారు. ఈ మేరకు కాటేజీల పునర్నిర్మాణం జరుగుతోంది.నాలుగున్నర ఎకరాల్లో దీనిని చేపట్టారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక శాఖకు 80 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ 80 ఎకరాల భూమిలో.. ఒబెరాయ్ సంస్థకు 40 ఎకరాలు.. మై కేర్ సంస్థకు 40 ఎకరాలు చొప్పున ఇచ్చారు. వీటికి తోడుగా ఫైవ్ స్టార్ హోటల్స్ కూడా రానున్నాయి. భోగాపురం, భీమిలి మండలాల్లో ఏర్పాటు అవుతున్నాయి. జీఎంఆర్ సంస్థ 500 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను ఆనుకుని ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించనుంది.వంద కోట్ల రూపాయలతో ఓ ప్రైవేట్ బీచ్ ఫ్రంట్ రిసార్ట్ నిర్మాణం కూడా మొదలైంది. దాదాపుగా రూ.150 కోట్లతో ఎయిర్‌పోర్ట్ దగ్గర కన్వెన్షన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. ఇప్పటికే తాజ్ హోటల్‌ను భీమిలి మండలంలో నిర్మించాలని నిర్ణయించడంతో ఇక ఇక్కడ అభివద్ధిని ఆపడంఎవరి తరమూ కాదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఒకవైపు 16వ జాతీయ రహదారి ఉండటం, మరోవైపు అందమైన, అందర్ని ఆకట్టుకునే సముద్రతీరం కూడా ఉండటంతో అదనపు ఆకర్షణగా మారనుంది. వీఎంఆర్‌డీఏతో పాటు ప్రభుత్వ శాఖలు ప్రయాణికులు సులువుగా చేరుకోవడానికి వీలుగా పదిహేను లింక్ రోడ్లు కూడా నిర్మించనున్నారు. విశాఖపట్నం తీర రోడ్డును కూడా ఆరు వరుసలుగా విస్తరించాలని భావిస్తున్నారు.దీంతో పాటు భోగాపురం విమానాశ్రయం దగ్గర వంద ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది ప్రభుత్వం. భోగాపురంతో పాటుగా ఆనందపురం, భీమిలి, పూసపాటిరేగ, తగరపువలస వంటి ప్రాంతాల్లో టౌన్‌షిప్‌ల నిర్మాణానికి రియల్టర్లు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందదనడంలో అతిశయోక్తి లేదు.

## ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలి

-మొదటిపేజీ తరువాయి

ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోంది." అని సీఎం తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## 'కూటమి వెన్నుపోటు.. అన్నదాత సుఖీభవలో మరో మోసం'

-మొదటిపేజీ తరువాయి



కారుమూరి తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'అన్నదాత సుఖీభవలో కూటమి మరో మోసం చేస్తోంది. 26వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు ఊదరగొట్టి.. ఎన్నికలైన 14 నెలల తర్వాత ప్రజలను మోసం చేసే కార్యక్రమం ప్రారంభించారు. 10,716 కోట్లు గత ఏడాది రైతులకు ఎగొట్టారు. ఏడు లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వడం లేదు. దర్శిలో సినిమా సెట్టింగ్ వేసి మంచాలకు కూడా పచ్చ రంగు వేసి ఈ కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం మరో వెన్నుపోటు రాజకీయానికి తెర తీసింది. రైతులను నట్టేట ముంచి 20వేలకు మాత్రమే పరిమితం చేసింది. ఐదేళ్లలో వైఎస్ జగన్ రైతులకు 67,500 అందించారు. తల్లికి వందనం కోతలు లేకుండా ఇస్తామని చెప్పి 13వేలు ఇచ్చారు. అందులో కూడా లక్షలాది మందికి పంగనామం పెట్టారు. రైతు గురించి పూర్తిగా ఆలోచించడం మానేశారు. రైతులను పూర్తిగా గాలికి వదిలేశారు. 5,500 రూపాయలకు కోకో పంట టన్నుకు ఇప్పిస్తామని చెప్పి మంత్రి అచ్చెన్నాయుడు రైతులను దారుణంగా మోసం చేశారు. మామిడికాయ కిలోకు 19 రూపాయలు ఇస్తామని చెప్పి రెండు రూపాయలకు పరిమితం చేశారు. రైతులు అన్యాయం అయిపోయారు. మిర్చి రైతుల గురించి కేంద్రానికి లేఖ రాసి మమ అనిపించారు. పొగాకు రైతుల పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది. ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. 24 గంటల్లో డబ్బులు వేస్తామన్నారు. మూడు నెలలకు కూడా డబ్బులు వేయలేదు. వైఎస్ జగన్ హయాంలో సున్నా వడ్డీతో రుణాలు ఇప్పించారు. రైతు పంట పండించకపోతే ఏ ప్రజాప్రతినిధి మనుగడ సాధించలేరు. వ్యవసాయం అవసరం లేకపోతే మీరు ఆకలికి ట్యాబ్లెట్ కనిపెట్టండి. గతేడాది అన్నదాత సుఖీభవ సొమ్ముతో కలిపి లబ్ధిదారులకు చెల్లించాలి. రోజుకు 450 కోట్లు అప్పు చేస్తూ రాష్ట్రాన్ని ఎటువైపు తీసుకెళు న్నారు అని విమర్శలు చేశారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్ అరెస్ట్ ఖాయం

**గుంటూరు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో బిగ్‌బాస్ జగన్‌ను కూడా ఆధారాలు దొరకగానే సిట్ అధికారులు అరెస్ట్ చేస్తారని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. ఈ స్కాంలో ఆధారాలు లేకుండా వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డిని అరెస్టు చేయరని తెలిపారు. ఈ స్కామ్‌లో సిట్ అధికారులు అన్ని ఆధారాలు సేకరిస్తుందని వెల్లడించారు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. శనివారం గుంటూరు జిల్లాలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో పెమ్మసాని మాట్లాడారు. తమ ప్రభుత్వంలో సూపర్ సిక్స్‌తో పాటు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పథకాలకు రూ.50,000ల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. గత జగన్ ప్రభుత్వంలో రూ.1000లు పింఛన్ పెంచడానికే ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ. 13000 మాత్రమే ఇచ్చిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవలో రూ. 20,000 ఇస్తున్నామని వెల్లడించారు. కేంద్రం ప్రభుత్వంతో కలిపి అన్నదాత సుఖీభవ మూడు విడతల్లో ఇస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎక్కడ హామీలు అమలు చేయలేదో చెప్పాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించారు.

## దేశంలో నీటి కొరత లేదు.. నిర్వహణే సమస్య

-మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ.. షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. "ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయి. భవిష్యత్‌లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్‌పూర్, జబల్‌పూర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం.

చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం..

ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారు. ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య. అందుకే రాష్ట్రాల మధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం" అని గడ్కరీ అన్నారు.

## సంపాదకీయం

### ప్రధాని- ఆర్ఎస్ఎస్ మధ్య

# అంతరం పెరుగుతోందా!

భాజపా – ఆరెస్సెస్ అనుబంధం భారత రాజకీయంలో అత్యంత ఆసక్తికరమైన, శక్తివంత మైన సంబంధాల్లో ఒకటి. జనసంఘం కాలం నాటికే ఆరంభమైన ఈ అనుబంధం, భారతీయ జనతా పార్టీ స్థాపన తర్వాత మరింత బల పడింది. ఆరెస్సెస్‌లో సేద్యం చేసిన కర్షకులు, పౌర అభ్యుదయమే లక్ష్యంగా భావించే స్వయం సేవకులు, భాజపాలో కీలక స్థానాల్లోకి వచ్చారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నుంచి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ వరకు ఆరెస్సెస్ ప్రభావం స్పష్టంగా కనిపించేది. కానీ, నరేంద్ర మోదీ మూడవ సారి ప్రధానిగా పదవిలోకి వచ్చిన తర్వాత ఆయన పాలనా శైలి, ఆరెస్సెస్ భావజాలం మధ్య తేడాలు కనబడు తున్నాయని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆరెస్సెస్, సిద్ధాంతపరంగా నూతన భారత నిర్మాణంలో 'సంస్కార' ప్రాతిపదికగా సామాజిక మార్పు, హిందుత్వ విలువల ప్రచారం ద్వారా జాతి నిర్మాణాన్ని కోరుతుంది. కానీ మోదీ పాలన నిత్య రాజకీయ దృష్టితో ముందుకు సాగుతున్నది. ఆయన నూతన భారత నిర్మాణంలో సామాజిక పరిమాణాల కన్నా రాజకీయ విజయమే ప్రధాన లక్ష్యంగా మారింది. ముఖ్యంగా ప్రజల మద్దతుతో కూడిన శక్తిమంతమైన నరేంద్ర మోదీ బ్రాండ్ నిర్మాణం, నిత్యం ఎన్నికల మూడ్, మెగా స్కీమ్‌లు, హిందూ ఓటు బ్యాంకు సమీకరణం వంటి అంశాలు గణనీయంగా మారాయి. ఈ క్రమంలో భాజపా కార్యనిర్వాహక నియంత్రణ ఆరెస్సెస్ చేతిలో ఉండకుండా, ప్రధానమంత్రి కార్యాలయం చుట్టూ కేంద్రీకృత మవుతోంది. నరేంద్ర మోదీ నియామకాలు, భవిష్యత్ రాజకీయ వారసత్వంపై తనదైన శైలి ప్రవేశ పెడుతున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవలి మూడవసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోదీ కేబినెట్ ఎంపికలో ఆరెస్సెస్ సూచనలు పూర్తిగా ప్రతిఫలించలేదనే విమర్శలు ఉన్నాయి. విశేషంగా, మురళీధర్ రావు, సంజయ్ మయుఖ్ వంటి స్వయం సేవకుల అభ్యర్థిత్వం పక్కన పెట్టడమే కాక, సంస్కృతి, విద్య, సమాజ సేవ రంగాలకే చెందిన వారికీ తక్కువ ప్రాధాన్యం ఇచ్చినట్టు తెలుస్తోంది. అంతేకాక, బిఎల్ సంతోష్ వంటి సంఘ ప్రచారకులు ఇప్పటికే పార్టీ పొలిటికల్ కంట్రోల్ నుంచి పక్కకు నెట్టబడ్డారని వాదనలు వచ్చాయి. దీంతో, ఆరెస్సెస్ మౌనం తప్ప మరో ప్రకటన చేయలేదు. ఇక ఆరెస్సెస్ సిద్ధాంతాలపై కేంద్రం దృష్టి మరిచిందని విమర్శలు వినిపిస్తున్నాయి. సంస్కృత భాషా అభివృద్ధి, ధర్మాచార్య వ్యవస్థకు ప్రోత్సాహం, ఆరెస్సెస్ అనుబంధ విద్యా సంస్థలకు నిధుల అనుకూలత వంటి రంగాల్లో మోదీ హయాంలో అనేక ఆశలున్నప్పటికీ, వాటి అమలులో చురుకుదనం తగ్గిందని సంఘ వర్గాలు భావిస్తున్నాయి. అంతేకాక, నూతన విద్యా విధానం, యూనిఫాం సివిల్ కోడ్, జనాభా నియంత్రణపై చట్టాలు వంటి హిందుత్వ సంబంధిత ముఖ్య రంగాల్లో తక్షణ చర్యలు తీసుకోవడంలో ఆలస్యం జరగడంతో, ఆరెస్సెస్ లో అసంతృప్తి పెరిగిందనే అభిప్రాయం వ్యాపక మవుతోంది. ఈ నేపథ్యంలో, ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్ ఇటీవల పదే పదే చేస్తున్న వ్యాఖ్యలు గమనించదగ్గవే. రాజకీయ నాయకులు వయసు 75 దాటిన తరువాత పదవులు వదిలిపోవాలని, తద్వారా యువతకు అవకాశం కల్పించ బడాలని ప్రకటించారు. ప్రధాని మోదీ కూడా 75కి చేరుతున్నందువల్ల, ఇది ప్రత్యక్ష సంకేతమా అనేదీ విమర్శలు ఉన్నాయి. ఆయన్ని స్వయంగా మోదీ కలవక పోవడం, భాజపా అగ్రనేతలు కోపతాపాలకు లోనై ,స్పందించక పోవడం అన్నీ రాజకీయ విశ్లేషకుల దృష్టికి వచ్చాయి. 'ఆసక్తికరమైన సమాజం కోసం రాజకీయాలు మారాలి', 'దేశ భవిష్యత్ కోసం మత సామరస్యమే మార్గం', 'నిర్బంధం కాదు, నైతికతే ముఖ్యమని' భాగవత్ పలుమార్లు చెప్పడం ద్వారా మోదీ పాలనను వ్యంగ్యంగా విమర్శించినట్టు భావన కలుగుతోంది. మోదీ కేంద్రీకృత పాలన విధానం, మంత్రివర్గ వ్యవహార శైలి, ఆయా రాష్ట్రాల భాజపా ముఖ్యమంత్రుల ఎంపికలో ఆరెస్సెస్ పాత్ర తగ్గిపోవడం వంటి అంశాలు ఈ వివిధాంతరాన్ని మరింత స్పష్టంగా చేస్తున్నాయి. అయితే ఇది పూర్తిగా విభేదం కాదు. మోదీ–ఆరెస్సెస్ మధ్య సంబంధం మౌలికంగా ఒకే భావజాలపు పునాది మీద నడుస్తున్నా, దాని కార్యరూపాలు, ప్రామాణికతల్లో తేడాలు రావడం సహజం. ప్రధానిగా మోదీ రాజకీయ అవసరాల దృష్టితో నిర్ణయాలు తీసుకుంటే, ఆరెస్సెస్ దాన్ని ధర్మ, సంస్కృతి, సంయమనం అనే పరిమాణాలతో పరిశీలిస్తుంది. అందువల్ల, ఈ అంతరం వాస్తవమే అయినా, అది శాశ్వత శత్రుత్వానికి దారితీయదని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. భాజపా – ఆరెస్సెస్ బంధం అనుబంధంగా పుట్టినదే. కానీ మోదీ బ్రాండ్ అధికంగా మూర్తిమత్వం చెందుతున్న ఈ కాలంలో ఆ అనుబంధం క్రమంగా బలహీన పడుతున్నదని విశ్లేషకుల భావన. భావజాలం ఒకటే అయినా, దానిని ఆచరణలోకి తీసుకు రావడంలో మోదీ దారిలో ఆరెస్సెస్ నడవటం కష్టమవుతోంది. ఇది భారత రాజకీయాల్లో ఓ మౌలిక మార్పుగా పరిగణించ వచ్చు. మోదీ తర్వాత భాజపా – సంఘ పరస్పర సంబంధాలు ఎటు పోతాయన్నది ఆసక్తికరమైన ప్రశ్నగా నిలుస్తోంది.

# సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత



హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా. కూడా పిలుస్తారు. నిజాం ఉస్మాన్ అలీఖాన్ స్థాయి నుంచి గ్రామాల్లోని దొరల వరకూ సాగిన అణచివేత విధానాలకు నిరసనగా తెలంగాణ సాయుధ పోరాటం పురుడు పోసుకుంది. వెట్టి చాకిరి, భావ వ్యక్తీకరణపై తీవ్ర ఆంక్షలు, మాతృ భాషలపై అణచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు వంటి ఎన్నో పరిణామాలు పోరాటానికి నేపథ్యంగా నిలిచాయి. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం దక్షిణాసియాలో, భారత దేశంలో స్వాతంత్ర్యానం తరం జరిగిన తొలి సాయుధ రైతాంగ తిరుగు బాటుగా జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించింది. ఆ విధంగా అది ఎన్నో సాయుధ పోరాటాలకు, ఉద్యమాలకు ఈ పోరాటం స్ఫూర్తి దాయకంగా నిలిచింది. నిజాం నిరంకుశ పాలనకు, దొరల, భూస్వాముల, దేశముఖ్ దోపిడీకి, అణిచివేతకు, హింసకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటమిది. దేశంలోనే తొలిసారిగా భూ సమస్యను బలంగా ముందుకు తెచ్చి భూ సంస్కరణల చట్టానికి నాంది పలికిన పోరాటమిది. తెలంగాణలో ముఖ్యంగా నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో ప్రతిపల్లె, ప్రతి గడప సాయుధ పోరులో మమేకమైనవే. దొడ్డి కొమరయ్య అమరత్వం నుంచి ప్రారంభమైన పోరులో వేలాదిమంది పోరాట యోధులను నిజాం పోలీసులు, రజకార్లు, భూస్వాములు, గుండాలు హత మార్చిన హృదయ విదారక నేపథ్యం. ఈ పోరాటం మామూలు వ్యక్తి నుండి మేధావుల వరకు ఆడమగ తేడా లేకుండా ఎందరినో కదనరంగం లోకి ఆకర్షించింది. అలాంటి వారిలో దాయం ప్రియంవద ఒకరు. దాయం ప్రియంవద (1928 – ఆగస్టు 3, 2013) తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడిన మహిళ. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దాయం రాజిరెడ్డి సోదరి. భీమిరెడ్డి నరసింహారెడ్డి, శశిరేఖ, మల్లు స్వరాజ్యం తదితర ఉద్యమ కారులంతా ప్రియంవద సమీప బంధువులు. నల్గొండ జిల్లా, తుంగతుర్తి మండలం వెంపటి సమీపంలోని తూర్పుగూడెంలో 1928లో లక్ష్మమ్మ, రామకృష్ణారెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. ప్రియంవదది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. రష్యన్ సాహిత్యం, గోర్కి నవలలు, రెండో ప్రపంచ యుద్ధం గురించి వెలువడిన పుస్తకాల పట్ల ఆసక్తిని కలిగి చదవడం వల్ల నాటి సమకాలీన పరిస్థితిని ఒంట పట్టించుకున్నారు. సుశిక్షితురాలైన గెరిల్లా సైనికురాలు ప్రియంవద తెలంగాణ సాయుధ పోరాటంలో కాలూనారు. 1943 సంవత్సరంలో 15ఏళ్ళ వయసు లోనే అన్న రాజిరెడ్డితో కలిసి ఖమ్మం ఆంధ్రమహాసభలో పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మభిక్షం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, దాయం రాజిరెడ్డి లతో కలిసి సూర్యాపేట ప్రాంతంలో జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. గెరిల్లా సైనికురాలిగా ఆయుధం పట్టడానికి ముందు ఆమె విజయవాడలో ఆత్మరక్షణ, ఆయుధశిక్షణ పొందారు. సాయుధ పోరాటంలో గాయపడ్డ యోధులకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేకంగా ఆరోగ్యసేవిక (నర్సింగ్) ట్రైనింగ్ పొందారామె. పదిహేనేళ్ల ప్రాయంలో ఆమె ఉద్యమం పట్ల ప్రభావిత మైనారు. స్త్రీల సమస్యలపై, రైతు కూలీల సమస్యలపై అన్నతో కలిసి ఉద్యమ బాట పట్టారు. 1952లో జరిగిన ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో పిడిఎఫ్ అభ్యర్థుల విజయానికి కృషిచేశారు. మహిళా హక్కుల సాధన, బాల్య వివాహాల నిర్మూలన, బాలికా విద్య కోసం ఉద్యమం చేపట్టారు. మహిళల కూలీరేట్ల పెంపు కోసం ఆమె రాజీలేని పోరాటం సాగించి, పెద్ద రైతు కుటుంబ నేపథ్యం కలిగిఉన్న అర్ధశేరు వడ్లు మాత్రమే ఉండే రోజు కూలీని, రెండుశేర్ల వడ్లు కూలీగా ఇప్పించారు. ఆంధ్రమహాసభలు వరంగల్, ఖమ్మంలో జరిగిన తర్వాత అన్న రాజిరెడ్డిను భువనగిరి ప్రాంతంలో పార్టీ ఆర్గనైజర్‌గా నియమించారు. ఇబ్బందుల్లో ఉన్న రాజిరెడ్డికి తోడుగా కొలనుపాక జైన మందిరంలో నడిపే స్కూలులో యాభై రూపాయల జీతంతో టీచర్‌గా చేరారు. అక్కడ ఒక సంవత్సరంపాటు పనిచేశారు. ఆసమయంలో వీరి కుటుంబంపై ప్రభుత్వం నిషేధం విధించడంతో 1944లో విజయవాడ వెళ్లారు. అక్కడ జరిగిన అఖిలభారత కిసాన్ మహాసభకు వలంటీర్‌గా పనిచేశారు. ఆ తర్వాత వివిధ గ్రామాలకు వెళ్లి తెలంగాణ సాయుధ పోరాటం గురించి ఆడవాళ్లలో చైతన్యం కలిగించారు. నల్గొండ జిల్లాలో పలు గ్రామాల్లో తిరిగి, పోరాట వ్యూహాల గురించి సమాజంలో స్త్రీలకుండే ఇబ్బందులు, వాటిని ఎదుర్కొనే పద్ధతులను గురించి, ఉత్తేజ ప్రసంగాల ద్వారా వివరించే ప్రయత్నాలు చేశారు. చదువు విషయంలో ఎవరైనా ముందుకొస్తే వాళ్ళకు పాఠాలు చెప్పారు. ఊళ్ళల్ల రజాకార్ల ఒత్తిడి ఎక్కువగా ఉన్న సమయంలో అమ్మను, నాన్నను చూసేందుకు సొంతూరుకు వెళ్ళిన విషయం తెలుసుకున్న పోలీసులు రాత్రి సమయంలో స్టేషనుకు, ఆపై తుంగతుర్తి క్యాంపుకు, తర్వాత సూర్యాపేటకు, చివరకు హైదరాబాద్ తరలించి, చంచల్‌గూడ జైల్లో బంధించారు. మూడు నెలల తర్వాత బయటికి జైలు నుంచి వచ్చిన ఆమె ఆయుధాలు పట్టి కాల్చడం నేర్చుకున్నారు. దళంలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా పరోక్షంగా మాత్రమే సహాయం అందించారు. మరోసారి స్వంత ఇంటిలో అరెస్టయి సికింద్రాబాద్ కంటోన్మెంట్ జైలుకు, ఆనంతరం వరంగల్ జైలుకు పంపబడ్డారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జైళ్ళలోనూ ఆమె జైలు జీవితం గడిచింది. ఎంచుకున్న లక్ష్య సాధన కోసం ఆమె వివాహం చేసుకోక ఒంటరిగానే బతికారు. ఉద్యమ రోజుల్లో ప్రజలకు అత్యంత దగ్గరగా గడిపిన ఆమె చివరి రోజుల్లో ప్రజా జీవితానికి దూరంగా జీవిస్తూ 2013, ఆగస్టు 3 న తుది శ్వాస విడిచారు.

# స్నేహమే దారి దీపం..!

స్నేహం అంటే ఓ త్యాగం, ఆపదలో అభయ హస్తం, కష్టాల్లో ఓ శీతల నేస్తం, ఆపదలో సాంత్వన నీడను చేకూర్చే మహా వృక్షం. ప్రాణ స్నేహితులకు ప్రత్యామ్నాయం ఉండదు. స్నేహం చేయని మనిషి ఉండడు. స్నేహితులు లేని తనువు ఉండదు. ప్రతి వ్యక్తి జీవితంలో స్నేహానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. స్నేహితుల హస్తాలు నిస్వార్థ నేస్తాలు. బంధువుల తో లేని ఓ అపురూపమైన అనుబంధం స్నేహితులతో ఉంటుంది. కొన్ని సమయాల్లో కుటుంబ సభ్యులతో పంచుకోలేని విషయాలను సహితం స్నేహితులతో పంచుకుంటాం. మనకు స్నేహితులు అనేకులు ఉండవచ్చు కాని ప్రాణ మిత్రులు కొద్ది మంది మాత్రమే ఉంటారు. ప్రాణ స్నేహితులతో మనం అన్ని విషయాలను దాపరికం లేకుండా పంచుకుంటాం. మనసుకు ప్రశాంతత, శరీరానికి ఉపశమనం కలిగిస్తుంది స్నేహ హస్తం. సహానుభూతికి ఓ చక్కని ఉదాహరణ స్నేహం. పరస్పర గౌరవానికి, త్యాగానికి చిరునామా ఫ్రెండ్‌షిప్. సన్నిహిత మిత్రుడు అంటే ఓ మహా నమ్మకం. స్నేహానికి వయోభేదం లేదు. చంటి వాడి నుంచి పండు ముసలి వరకు అందరికీ స్నేహితులు ఉంటారు, వద్దన్నా ఆనందాలను వడ్డిస్తూ ఉంటారు. స్నేహం విలువను తెలుసుకోవడం, మంచి స్నేహితులతో సంబంధాలు కొనసాగించడం, అపార్థాలను నివృత్తి చేసుకొని స్నేహాన్ని కొనసాగించడం, బేధాభిప్రాయాలను దూరం చేసుకోవడం, పౌర సమాజంలో శాంతి పందిరి వేయడానికి అనుకూలమైన అనువైన సందర్భంగా ప్రతి ఏట ఆగస్టు మాసంలోని మొదటి ఆదివారం రోజున "జాతీయ స్నేహ దినోత్సవం (నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే)" పాటించడం కొనసాగుతున్నది. 2025 జాతీయ స్నేహ దినం వేదికగా స్నేహ మార్గం ద్వారా శాంతి, సంఘీభావం, సంస్కృతుల మధ్య అవగాహనలను పెంపొందించే ప్రయత్నాలు నిర్వహించాలి. వివిధ దేశాలు, జాతులు, మతాలు, కులాలు, అసమానతలను మరిచి అందరం స్నేహ బంధంతో ఏకం కావడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాం. స్నేహ బందం పరమ పవిత్రమైనది. నిజమైన స్నేహితుల మధ్య విడదీయరాని ప్రేమ అనే అభేద్య బంధం పెనవేసుకొని ఉంటుంది. మంచి స్నేహితులు కొన్ని విషయాల్లో విభేదించినా, సదా ఒక్కటిగానే ఉంటారు. చిన్ననాడే స్నేహం అనే బంధం మొలకెత్తుతుంది. అమ్మనాన్న తర్వాత మన సంక్షేమాన్ని, శ్రేయస్సును నిస్వార్థంగా తలుస్తూ మన వెంట నడిచే వ్యక్తులు మన ప్రాణ మిత్రులు మాత్రమే. బడికి వెళ్లడంతో మనకు నూతన స్నేహితులు పుడతారు. వారితోనే మన దినచర్య ముడిపడి ఉంటుంది. చదవడం, ఆడడం, పాడడం, మాట్లాడుకోవడం, సరదాగా తిరగడం లాంటివి మన ప్రాణ స్నేహితులతోనే ముడిపడి ఉంటాయి. ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకునే స్థాయికి స్నేహం ఎదుగుతుంది. తరగతులు పెరిగిన కొద్దీ తరగతులు మారుతూ, కొత్త మిత్రులు వచ్చి చేరతారు. పాత మిత్రుల స్నేహం కొనసాగుతూనే ఉంటుంది. స్నేహితులు పెరిగిన కొద్దీ బయటి ప్రపంచం కొత్తగా కనిపిస్తుంది. అందరి సంస్కృతీ వారసత్వాలు అర్థం అవుతాయి. మన జీవితానికి లక్ష్యాలను కూడా మిత్రులు నిర్ణయించుకునే స్థాయి కూడా వస్తుంది. అంతర్జాతీయ స్నేహ దినం వేదికగా పాత మిత్రులను కలవడం, కొత్త మిత్రులతో సరదాగా గడపడం, ఆపాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ పంచుకోవడం, తమ తమ అనుభవాలను పంచుకోవడం, స్నేహితుల కష్టాలను తెలుసుకొని సహాయం చేయడం, సామాజిక మాధ్యమాల్లో స్నేహ బంధాల విలువను వివరించడం, పాత స్నేహితులతో ఉన్న ఫోటోలను పంచుకోవడం, హాపీ ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు చెప్పుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు.

# బయటపడుతున్న అమెరికా అసలు రూపం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోకతప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు. ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్? ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్?. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయబోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్?తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్?లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్?తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్?తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్?కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్?ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది. ప్రస్తుతం పాక్?కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్?లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. యూఎస్– పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్?లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్?ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్–పాక్ ట్రేడ్ డీల్?కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్?తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు.

# అన్నదాతలకు కూటమి ప్రభుత్వం వెన్ను పోటు.. సుఖీభవ కాదు...కోతల సుఖీభవ...

తొలి ఏడాది సాయం ఎగ్గొట్టి..నేడు కోతలు పెట్టి..భారీగా తగ్గించిన అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల సంఖ్య...
రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది దూరం...
కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అన్నదాత సుఖీభవ క్రింద ఇప్పుడు అందిస్తున్న రూ 5 వేలుతో పాటు.. బాకీ పడ్డ రూ 35 వేలును వడ్డీతో సహా ఏకకాలంలో ఇవ్వాలి...
పంటలు పెట్టి నష్టపోయిన రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ,ఇన్స్యూరెన్స్ లు అందించి ఆదుకోవాలి...
పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలి.
వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్

**రాయచోటి ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** కూటమి ప్రభుత్వం రైతులకు వెన్నుపోటు పొడిచిందని , ఇప్పుడు అందిస్తున్నది అన్నదాత సుఖీభవ కాదని కోతల సుఖీభవ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రైతు ప్రతి రోజూ రెక్కాడితే కానీ డొక్కాడని రైతును మోసం చేయడం అన్యాయమన్నారు.చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టో లో క్రమం తప్పకుండాఅన్నదాత సుఖీభవ (రైతు భరోసా) క్రింద కేంద్రంతో సంబంధం లేకుండా, రూ 20 వేలును ఒకే సారి అందచేస్తామని చెప్పారన్నారు. పోయిన ఏడాది 2024-2025 ఆర్థిక సంవత్సరానికి పూర్తిగా ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా,చెప్పిన రూ 20 వేలును ఎగరకొట్టి రైతన్నకు మోసం చేసారన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ అయిపోతున్న తరుణంలో తూతూ మంత్రంగా నేడు రూ 5 వేలును రైతుల ఖాతాలలో వేస్తూ ఆర్భాటం చేస్తున్నారన్నారు. అదికూడా గత జగన్ ప్రభుత్వంలో ఇస్తున్న లబ్ధిదారుల రైతుల కంటే రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది లబ్ధిదారుల రైతులకు తక్కువగా ఇస్తున్నారన్నారు. రైతులపై కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం ,విలువ వున్నా వారి చెప్పిన మేరకు ఇప్పుడు ఇస్తున్న రూ 5 వేలుతో పాటు బాకీ పడ్డ రూ 35 వేలును వెంటనే వడ్డీతో సహా రైతుల ఖాతాలలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**రైతులను మోసం చేయడం సమంజసమా?**



గత ఎన్నికల ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయానికి దన్నుగా ఉండేందుకు తన మ్యానిఫెస్టోలో పెట్టుబడి నిధి క్రింద నాలుగు సంవత్సరాలకు ఏటా ప్రతి రైతుకు రూ12,500 చొప్పున రూ 50 వేలు అందిస్తామని హామీ ఇచ్చి, ఎన్నికలు అయిన తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత, కేంద్రం ప్రభుత్వం ఇవ్వడంతో రైతు సంక్షేమం దృష్ట్యా అదనంగా కలిపి రూ 12,500ను రూ.13,500 చేసి ఐదేళ్ల పాటు అందించేందుకు నిర్ణయించి ఏటా రూ 13,500 చొప్పున ఐదేళ్లకు గాను రూ.67,500 ను అందించి, రైతులపై తన చిత్తశుద్ధిని జగన్ చాటుకున్నారన్నారు. ప్రతి ఏడాది రూ 20 వేలు ఇస్తామని చెప్పి, ఒక్క ఏడాది పూర్తిగా ఎవరగొట్టి, ఇప్పుడు కేవలం రూ 5 వేలును ఇవ్వడం రైతును మోసం చేయడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు. మామిడి రైతుల దగ్గర ఇన్స్యూరెన్స్ కట్టించుకున్నారే కానీ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ఏ రైతుకూ పరిహారం వచ్చింది లేదన్నారు. ఖరీఫ్ అయిపోయి వచ్చింది.. రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులవల్ల ఎక్కడా కూడా వేరుశనగ పంటనూ ఐదు శాతం కూడా సాగుచేయక, ఎటువంటి ఆహార పంటలు పెట్టుకోలేక రైతుల పరిస్థితి దారుణంగా ఉందని ఆయన ఆవేదన,ఆందోళన వ్యక్తం చేశారు.ఒకటిన్నర సంవత్సర కాలం నుంచి రైతులకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. ఇన్ ఫుట్ సబ్సిడీ, పంటల బీమా లు అందలేదన్నారు.తన కడుపు మాడ్చుకొనైనా, పదిమందికి అన్నం పెట్టే రైతన్న ను ఏరకంగానూ ఆదుకోకపోవడం, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడాన్ని వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తు న్నామన్నారు.వ్యవసాయ మీద ఆధారపడిన రైతులకు మేలు చేయకపోతే వాళ్ళ ఉసురు తగులుతుందన్నారు.

**అన్ని వర్గాలకూ మోసమే...**

చదువుకునే ప్రతి విద్యార్థికి మోసమే, ఆరోగ్యపరంగా ఆరోగ్యశ్రీని పూర్తి స్థాయిలో అందివ్వకుండా పేదలకు మోసమే, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసమే, 50 ఏళ్ళు నిండిన బడుగు, బలహీన వర్గాలకు పెన్షన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసమే, ఆడబిడ్డ నిధి ద్వారా మహిళలకు నెలకు రూ 1500 అందిస్తామని చెప్పి వారికీ మోసమే . ఇలా అన్ని వర్గాలను చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైనా రైతుల ఉసురు తగిలితే బాగుపడే పరిస్థితి ఉండదని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచనలు చేసి అన్నదాత సుఖీభవ క్రింద ఇప్పటివరకు బాకీపడ్డ రూ 35 వేలును ఏకకాలంలో రైతుల ఖాతాలలో జమచేయాలని, పంటలు పెట్టి నష్టపోయిన ప్రతి రైతుకూ ఇన్ ఫుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్స్ లు అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని శ్రీకాంత్ రెడ్డి కోరారు.



# దేశం సుసంపన్నంగా ఉండాలి






- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

**ఆగస్ట్ 2 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ శనివారం కుటుంబ సమేతంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, దేశం సుసంపన్నంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ముందుగా ఆలయం వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, టీటీడీ ఈవో జె. శ్యామల రావు, జేఈవో వి. వీరబ్రహ్మం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికారు. ఆలయంలోకి చేరుకున్నాక ధ్వజస్తంభానికి మొక్కులు చెల్లించారు. అనంతరం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలతో మంత్రి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం కేంద్ర మంత్రికి టిటిడి ఈవో జె. శ్యామలరావు అమ్మవారి ప్రసాదాలు, వస్త్రాలను కేంద్ర మంత్రికి అందచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జి. భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, అర్చకులు బాబు స్వామి, ఏఈవో దేవరాజులు ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..

# "అవధాన బాల భాస్కరము"
## పుస్తక పరిచయం: శతావధాని ఉప్పలధడియం భరత్ శర్మ

**ఆగస్ట్ 2 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** అవధాన విద్యలోని పలు రకాల విన్యాసాలకు నిలయం "అవధాన బాల భాస్కరము" పుస్తకమని తిరుపతికి చెందిన శతావధాని, ప్రవచనకర్త ఉప్పలధడియం భరత్ శర్మ అన్నారు తిరుపతి ప్రెస్ క్లబ్లో శనివారం శతావధాని ఉప్పలధడియం భరత్ శర్మ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు తాను దేశ విదేశాల్లో 3 శతావధానాలు, 87 అష్టావధానాలు నిర్వహించానని తెలియజేశారు. అందులో భాగంగా మొదటి యాభై అష్టావధానాలను "అవధాన బాలభాస్కరము" పేరుతో పుస్తక రూపంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ పుస్తకాన్ని గత నెల 25 26 27 తారీకుల్లో తనకు గురువు అయిన త్రిభాషా మహా సహస్రావధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ వారణాసిలో నిర్వహించిన శతావధానంలో ఆవిష్కరించారన్నారు. కాగా తెలుగు భాష పట్ల మక్కువ గల విద్యార్థులకు, తిరుపతి ప్రజలకు ఈ "అవధాన బాలభాస్కరము" పుస్తకాన్ని ఈ సందర్భంగా పరిచయం చేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా అవధాన బాలభాస్కరము పుస్తకాన్ని ప్రదర్శించి, వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో "అవధాన బాల భాస్కరము"పుస్తక ప్రచురణకు ఆర్థిక, హార్దిక సహకారం అందించిన ఏఐసీసీ సభ్యురాలు కిడాంబి ప్రమీలమ్మ, శ్రీ చక్ర హాస్పిటల్స్ మరియు వుడ్సైడ్ హొటల్స్ అధినేత డాక్టర్ అర్చన, పుస్తకానికి ముందుమాట రాసిన శతావధాని ఆముదాల మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శతావధాని భరత్ శర్మ వారిని శాలువాలతో సత్కరించారు




# ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే గౌరవ డాక్టరేట్ పొందిన ప్రథమ పోలీస్ కర్నూల్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.శేషయ్య.

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 02 కర్నూలు** క్షణం తీరికలేని ఉద్యోగం ఏదైనా ఉంది అంటే అది పోలీస్ ఉద్యోగం అని చెప్పవచ్చు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధి నిర్వహణలో నిరంతరం శ్రమిస్తూనే, సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించడం అంటే అది తప్పక గుర్తించాల్సిన విషయమే. ఇందుకు నిదర్శనంలా, అందరికీ ఆదర్శంగా గౌరవ డాక్టరేట్ పొంది పోలీసు వ్యవస్థకే గర్వ కారణంగా కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి శేషయ్య గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా శనివారం కలిసిన మీడియా తో ఇన్స్పెక్టర్ పి శేషయ్య మాట్లాడుతూ నేను సర్వీస్ లో చేరినప్పటి నుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాల ప్రొఫైల్ ను ఎంపిక నిమిత్తం ఢిల్లీకి పంపించడం జరిగింది అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి వివిధ రంగాలలో ప్రత్యేక సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన వారి ప్రొఫైల్ లను పరిశీలించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ నుంచి గౌరవ డాక్టరేట్ కోసం తనను ఎంపిక చేశారని ఇన్స్పెక్టర్ శేషయ్య తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి తనతో పాటు ఎంపికైన తెలంగాణ వాసి గీతాంజలి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ ను కూడా ఎంపిక చేశారు. జూలై 31న ఢిల్లీలో జరిగిన సమావేశంలో మా ఇద్దరికీ గౌరవ డాక్టరేట్ తో సన్మానించారని వారు తెలిపారు.ఈ అవార్డును వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, వరల్డ్ పీస్ యునైటెడ్ నేషన్ యూనివర్సల్, సీఈవో కవితాబజాజ్ గారి చేతుల మీదుగా అందుకున్నామని తెలిపారు.



## గండి క్షేత్రంలో ఘనంగా ప్రారంభమైన రెండవ శనివారం శ్రావణమాసం ఉత్సవాలు



**వైఎస్ఆర్ కడప జిల్లా ఆగస్టు 02 ప్రజా జ్యోతి** గండి వీరాంజనేయ స్వామిని ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఆలయ పూజారులు కేసరి, రాజా స్వాములు స్వామివారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే తరలివస్తున్న భక్తులు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించిన ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య, పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ.

## రైతు భరోసా కేంద్రంలో అన్నదాత సుఖీభవ
- వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు..



**కొత్తూరు ఆగస్టు02, ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరు మండలం రైతు భరోసా కేంద్రంలో అన్నదాత సుఖీభవ - వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20,000ల ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం ఈరోజు ప్రారంభం అవుతోందనీ ,46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతగా రూ.3,174.43 కోట్లు జమ కానున్నాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఏవో, ఎంపిడిఓ, ఎమ్.ఆర్.ఓ, అధికారులు పాల్గొన్నారు.

## తల్లి పాలు పిల్లల కు ఎంతో ఆరోగ్యం ..



**కొత్తూరు ఆగస్టు 02 ప్రజా జ్యోతి న్యూస్** తల్లి పాలు అప్పుడే పుట్టిన బిడ్డలకు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని అలాగే పిల్లల లో వ్యాధినిరోధక శక్తిని పెంచుతుందోని కొత్తూరు మండల టీడీపీ యువ నాయకులు శేపాన విక్రమ్ అన్నారు. ఖురిగాం పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా పలు సూచనలు అందించారు... విక్రమ్ కార్యక్రమంలో శేపాన విక్రమ్, సర్పంచ్ శేపాన అశోక్,పంచాయతీ సెక్రటరీ నరేష్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు....

## అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు సతీమణి తామర సర్పంచ్ మామిడి సుదిష్ణ.




**పాతపట్నం ఆగస్టు 02 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో సచివాలయం -3 రైతు సేవా కేంద్రం ప్రాంగణంలో జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం అమలు కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు సతీమణి తామర సర్పంచ్ మామిడి సుధీష్ణ .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, ఎడి ఎ.రాజు గోపాల్ రావు స్పెషల్ ఆఫీసర్ ఏడి మంచు కరుణాకర్ రావు, ఏవో పి కిరన్ వాణి,మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## అంగన్వాడీ కేంద్రాలకు టీవీలు పంపిణీ




**సిద్ధవటం ఆగస్టు 2( ప్రజా జ్యోతి న్యూస్)** సిద్ధవటం మండలం లోనీ అంగన్వాడీ కేంద్రాలు బెటాలియన్, చాముండేశ్వరి పేట, మిట్టపల్లి, ఎస్.కె ఆర్ నగర్ హెచ్ డబ్ల్యు ఉప్పరిపల్లి ముమ్మడిగుంటపల్లి, మాధవరం 123, సిద్ధవటం 2, సిద్ధవటం 8, గొల్లపల్లి, శాంతినగర్, సంటిగరిపల్లి, తురకపల్లి, జంగాలపల్లి , మంగ్లవండ్లపల్లి, కేంద్రాలకు సెల్కన్ కంపెనీ ..విజయవాడ వారి నుండి టీవీ లు వచ్చినట్టు కడప అర్బన్ సీడీపీఓ జె వాణి ఒక ప్రకటన లో తెలిపారు

## కొత్తగా పింఛన్లు పంపిణీ
టిడిపి ఇంచార్జ్ ,యనమల మదనమోహన్



**లక్కిరెడ్డిపల్లి,ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండలం నందు దప్పేపల్లి గ్రామంలో ఈనెల కొత్తగా పింఛన్లు మంజూరైన సందర్భంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదనమోహన్ ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బాలే పెద్ద రెడ్డయ్య, అంజన్నప్ప,కృష్ణమోహన్ రెడ్డి, ఆనంద్, రామంజి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నారు...

మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి..

**పాతపట్నం ఆగస్టు ,02 ప్రజా జ్యోతి న్యూస్** – పెంచిన కరెంట్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.... – ప్రజలపై పన్ను భారం, విద్యుత్ ఛార్జీల పెంపు, అప్పులే చంద్రబాబు సంపద సృష్టి....కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై పన్నుల భారం, విద్యుత్ ఛార్జీల పెంపు, అధిక అప్పుల రూపంలో ప్రజలను పీడిస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు కనీస ఉపశమనం కలిగించకుండా, ఇప్పటికే ఉన్న ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోందన్నారు. అధిక విద్యుత్ ఛార్జీల పెంపు సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, ఇది పూర్తిగా ప్రజల సంక్షేమానికి వ్యతిరేకమని అన్నారు. చంద్రబాబు పాలన 'బాబు షూరిటీ.. బాదుడు గ్యారంటీ'లా ఉంది. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, విద్యుత్ ఛార్జీల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను నిలువునా దోచుకుంటోందన్నారు. "ఎన్నికల ముందు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని, విద్యుత్ ఛార్జీలు పెంచమని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'సూపర్ సిక్స్', 'మీ భవిష్యత్తుకు మాది గ్యారంటీ' అని ప్రజలను నమ్మించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదు,". ఒకేసారి విద్యుత్ ఛార్జీలు పెంచితే ప్రజలు తిరుగుబాటు చేస్తారని భావించి, విడతల వారీగా భారాన్ని పెంచుతున్నారన్నారు. "చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచం, తగ్గిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక తగ్గించకపోగా, ఎన్నడూ లేని విధంగా విద్యుత్ ఛార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరిచారు. చంద్రబాబు అధికారంలో పెరిగినంతగా విద్యుత్ ఛార్జీలు ఏ ప్రభుత్వంలోనూ పెరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నది ఏదైనా ఉందంటే అది కరెంటు బిల్లు మాత్రమే," అన్నారు. "ఎస్సీ, ఎస్టీ కాలనీలు అంధకారంలోకి వెళ్లిపోయాయి. గతంలో ఏ ప్రభుత్వం పెంచనంతగా ఛార్జీలు పెంచారు. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించగా, ఈ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసి ప్రజలను అంధకారంలోకి నెట్టేసింది. ప్రజల మీద వేసే భారాన్ని తగ్గించాలి. 'సూపర్ సిక్స్' అంటూ హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం మరోవైపు విద్యుత్ ఛార్జీల పేరుతో వారిని దోచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే వాడకంతో సమానంగా అదనపు ఛార్జీలను వసూలు చేస్తూ సామాన్యుల నడ్డి విరిచేలా ప్రతి నెలా విద్యుత్ భారం పెరుగుతూనే ఉంది," ఈ చర్యలు చంద్రబాబు సంపద సృష్టికి దోహదపడుతున్నాయని, కానీ సామాన్య ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి. ప్రజలపై పన్ను భారం, విద్యుత్ ఛార్జీల




పెంపు, అప్పుల పెంపు వంటి చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలి. కూటమి ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకుని, ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా అన్నదాత సుఖీభవ. పీఎం కిసాన్ కార్యక్రమం

టిడిపి ఇంచార్జ్ యనమల మదనమోహన్

**లక్కిరెడ్డిపల్లి.ఆగస్టు. 2(ప్రజా జ్యోతి)** అన్నదాత సుఖీభవ పథకంతో వ్యవసాయానికి సాయం అందుతుందని, రైతును రాజు ను చేయడమే కూటమి ప్రభుత్వ%శీ% యొక్క లక్ష్యమని టిడిపి ఇంచార్జ్ యనమల మందనమోహన్ తెలియజేశారు. శనివారం లక్కిరెడ్డిపల్లి సచివాలయం పరిధిలో గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ అధికారులు ,యనమల మదనమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యనమల మదనమోహన్ మాట్లాడుతూ అన్నం పెట్టే రైతుకు సాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ పథకం, పిఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు చొప్పున ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రెండు వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 5000 రూపాయలు కలిపి సూపర్ సిక్స్ హామీ మేరకు శనివారం రైతులకు ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాక రైతు బాగున్నప్పుడే దేశం బాగుంటుందని, అందుకే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వచ్చే సాయం ఉపయోగించుకుని ప్రతి రైతు పంటలు పండిస్తూ, దేశానికి అన్నం పెట్టాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల ఆదుకునేందుకు ఎన్డీఏ కోటం ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే సబ్సిడీలో రైతులకు ఎరువులను,వ్యవసాయ సామాగ్రి నీ అందిస్తుందని,రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. అంతేకాకుండా వైసిపి ప్రభుత్వంలో కేంద్రం ఇచ్చే 6000 తో కలిపి 13 వేల500 రూపాయలు మాత్రమే ఆనాడు ఇచ్చేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కిరణ్ రాజు, పంచాయతీ సెక్రెటరీ, మధుసూదన్, వెంకటయ్య, వెంకటప్ప, రాజేష్, గురు స్వామి వెంకటేశ్వర్లు, ఆస్పత్రి కమిటీ చైర్మన్ వెంకటరామరాజు, కిరణ్



శ్రీనివాసులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:

మంత్రి కొలుసు పార్థసారథి
బాపట్ల జిల్లాకు రూ.108.47 కోట్ల చెక్కు
రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ
సకాలంలో ధాన్యం చెల్లింపులు
రేపల్లెకు రూ.18.95 కోట్లు
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతుకు మేలు






**బాపట్ల ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలంటే రైతు బాగుండాల్సిందేనని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం రేపల్లె మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం 2025-26 మొదటి విడత పెట్టుబడి సాయం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహజ సిద్ధ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను వారు సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పీఎం కిసాన్ పథకం ద్వారా ఇచ్చే రూ.2 వేలకు అదనంగా 5 వేల రూపాయలు జతచేసి రైతుల ఖాతాల్లో మొత్తం 7 వేల రూపాయలు జమ చేసినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతులకు 2342 కోట్ల రూపాయలు విడుదల చేసామని తెలిపారు . వ్యవసాయానికి అవసరమైన నీరు, ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లో నగదు జమ చేస్తామని, ఇప్పటివరకు 13,500 కోట్ల రూపాయలు చెల్లించామని వెల్లడించారు. గత ప్రభుత్వ బకాయిల కింద 1637 కోట్లను కూడా మంజూరు చేశామన్నారు. కౌలు రైతులకు రూ.3826 కోట్ల రుణాలు మంజూరు చేసినట్టు వివరించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వల్లే రైతులకు ఇలా న్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, రేపల్లె నియోజకవర్గంలోని 28,634 రైతు కుటుంబాలకు 18.95 కోట్ల రూపాయలు విడుదల చేశామని తెలిపారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ కింద రైతులకు కొత్త పాస్‌బుక్లు ఇస్తున్నామని చెప్పారు. ఎవరైనా లబ్ధి పొందకపోతే 155251 కాల్ సెంటర్‌కి ఫోన్ చేయాలన్నారు.ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే చంద్రబాబు నాయుడు ముఖ్యమైన హామీ అని అన్నారు. కౌలు రైతులు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకూ ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. దేశం మొత్తం మీద 10 కోట్ల మంది రైతులకు పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీని కొనియాడారు.జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ, ఖరీఫ్, రబీ కాలాల నీటి అవసరాల కోసం ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక కేంద్రాల ఏర్పాటుతో పాటు గోదాములు ఏర్పాటు చేశామని తెలిపారు. ఖలీఫ్ ప్రాంతంలో 35 వేల ఎకరాలకు నీరు అందించామని వెల్లడించారు.కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలోని 1,60,441 రైతు కుటుంబాలకు 108.47 కోట్ల రూపాయల మెగా చెక్కును, రేపల్లె నియోజకవర్గానికి సంబంధించిన 18.95 కోట్ల రూపాయల చెక్కును మంత్రులు కలిసి విడుదల చేశారు. రైతు సంక్షేమంలో మన మంచి ప్రభుత్వం పేరుతో కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. సుబ్రహ్మణ్యేశ్వరరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్లు మత్తి అనురాధ, బోగి బోయిన వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఈనెల 5 తేదీన స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) నందు జవహర్ నాలెడ్జ్ సెంటర్ (జెకేసి) ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నిరుద్యోగ యువతీ యువకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక మార్కెట్ నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,సోదరులు గుమ్మునూరు నారాయణ స్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు,టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ మరియు ఎస్కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య అధ్యక్షతన జాబ్ మేళా పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన స్థానిక ఎస్ కే పి కళాశాల నందు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ జాబ్ మేళాలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని, కావున 10వ తరగతి ఐటిఐ ఇంటర్ డిగ్రీ డిప్లమా బిటెక్ పీజీ పూర్తిచేసిన 18 నుంచి 44 సంవత్సరాల ఉన్నటువంటి వారు అర్హులని తెలిపారు. వీరికి నెలకు వేతనం రూ:11000 నుండి రూ:40000 వరకు జీతం ఉంటుందని, ఈ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం 09:30 గంటలకు హాజరుకావాలని తెలిపారు.కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యి ఉపాధి పొందాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య, మరియు జేకెసి కో-కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ నాగరాజు తెలిపారు.ఈ




కార్యక్రమములో బండారు ఆనంద్,కే.సి,హరి టిడిపి మండల అధ్యక్షులు రామన్న చౌదరి,అధ్యాపకులు డా.గోపి నాయక్ డా. బాలకృష్ణ, జాకీర్ హుస్సిన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు ఇంటర్వ్యూకి హాజరయ్యేవారు లింకులో క్రింది రిజిస్టర్ చేసుకోగలరు.

## ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే గౌరవ డాక్టరేట్ పొందిన ప్రథమ పోలీస్ కర్నూల్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.శేషయ్య.



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 02 కర్నూలు** క్షణం తీరికలేని ఉద్యోగం ఏదైనా ఉంది అంటే అది పోలీస్ ఉద్యోగం అని చెప్పవచ్చు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధి నిర్వహణలో నిరంతరం శ్రమిస్తూనే, సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి సారించడం అంటే అది తప్పక గుర్తించాల్సిన విషయమే. ఇందుకు నిదర్శనంలా, అందరికీ ఆదర్శంగా గౌరవ డాక్టరేట్ పొంది పోలీసు వ్యవస్థకే గర్వ కారణంగా కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్.పి. శేషయ్య గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా శనివారం కలిసిన మీడియా తో ఇన్స్పెక్టర్ డాక్టర్.పి. శేషయ్య మాట్లాడుతూ నేను సర్వీస్ లో చేరినప్పటి నుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ చేసిన పలు సామాజిక సేవా కార్యక్రమాల ప్రొఫైల్ ను ఎంపిక నిమిత్తం ఢిల్లీకి పంపించడం జరిగింది అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి వివిధ రంగాలలో ప్రత్యేక సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన వారి ప్రొఫైల్ లను పరిశీలించిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ నుంచి గౌరవ డాక్టరేట్ కోసం తనను ఎంపిక చేశారని ఇన్స్పెక్టర్ శేషయ్య తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి తనతో పాటు ఎంపికైన తెలంగాణ వాసి గీతాంజలి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ ను కూడా ఎంపిక చేశారు. జూలై 31న ఢిల్లీలో జరిగిన సమావేశంలో మా ఇద్దరికీ గౌరవ డాక్టరేట్ తో సన్మానించారని వారు తెలిపారు.ఈ అవార్డును వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, వరల్డ్ పీస్ యునైటెడ్ నేషన్ యూనివర్సల్, సీఈవో కవితాబజాజ్ గారి చేతుల మీదుగా అందుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ డాక్టర్ పి శేషయ్య గారిని పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు

## వెల్దుర్తి ప్రాజెక్టు చెరకులపాడు గ్రామం తల్లి వార్షికోత్సవ సిడిపిఓ లుక్. సూపర్వైజర్ పద్మావతి. ఆధ్వర్యంలో




**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 02 వెల్దుర్తి** ఆగస్ట్ 1 నుండి 7 వరకు తల్లిపాల వార్షికోత్సవం కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. సూపర్వైజర్ పద్మావతి మేడం మాట్లాడుతూ తల్లిపాల ఆరోగ్యకరమైన మురుపాలు వెంటనే ఇవ్వాలి బిడ్డ పుట్టిన గంట లోపల తల్లిపాలు ఇవ్వాలి బిడ్డకు తల్లిపాలు మొదటి టీకాలి బిడ్డతల్లి పాలుతాగడం వల్ల త్వరగాగర్భం దాల్చారు బాలింతలకు గర్భవతులకు తెలియజేయడమైనది. పంచాయతీ సెక్రెటరీ గురుమూర్తి.ఆధార్ ల గురించి వివరించాడు పుట్టిన వెంటనే బిడ్డ ఆధార్ తీయించాలి రేషన్ కార్డులు అప్లై చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మహిళా పోలీస్ రేణుక వెల్ఫేర్ పురుషోత్తం అంగన్వాడి టీచర్ నిర్మల సుమలత అనంతమ్మ ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

## బాలికల అభ్యున్నతికి కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయాలు ఒక వరం

విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ మెంబర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ధోనిముక్కల రోడ్డు నందు గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ మెంబర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్ సందర్శించడం జరిగింది. హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడు తూ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమగ్ర శిక్ష పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేజీబీవీ ల పనితీరు చాలా బాగుందని ముఖ్యంగా తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు అలాగే బడి మానేసిన పిల్లలకు బాలికల సర్వతో ముఖాభివృద్ధి సాధించడానికి దోహదపడు తుందని,చదువుతోపాటు చిత్రలేఖనం శాస్త్రీయ పరిజ్ఞానం సాంఘిక నడివడిక సమిష్టి నిర్ణయాలు ఆట పాటలతో శారీరక దృఢత్వాన్ని సామాజిక స్పృహను కలిగి ఉండడం జరుగుతుందని మెనూ ద్వారా ఇస్తున్న ఆహారంలో అనేక పోషక విలువలు ఉన్నాయని విద్యార్థులు లక్ష్యంతో వారు గమ్య స్థానాలు చేరడమే తరువాయని పేర్కొన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యా హ్న భోజనంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజి కార్యకర్త నీలకంఠ స్కూల్ ప్రిన్సిపల్ మెహముదా బేగం,జాగ్ను బాను,పద్మావతి, సత్యవతి,జయలక్ష్మి,రూప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి కాంపోనెంట్ ను వినియోగించుకొని గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** ఎస్టి కాంపోనెంటును వినియోగించుకొని గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధ్యక్షతన జిల్లాస్థాయి షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ (ఎస్టీ సబ్ ప్లాన్) కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్టి సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఎస్టి కాంపోనెంట్ లో హౌసింగ్ పంచాయతీరాజ్ తదితర శాఖలకు కేటాయించిన బడ్జెట్ పై జిల్లా కలెక్టర్కు మరియు కమిటీ సభ్యులకు వివిధ అంశాలను వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్రస్థాయి బడ్జెట్లో 5.53% ఎస్టి కాంపోనెంట్ కింద కేటాయించిందని అన్నమయ్య జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ఇదే శాతంలో కేటాయించబడిందన్నారు. ఎస్టి కాంపోనెంటులో వివిధ శాఖలకు కేటాయించిన బడ్జెట్ను వినియోగించుకొని గిరిజనుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో శ్రీస్వామినారాయణ సంప్రదాయ అక్షరపురుషోత్తమ మందిర ఆవిష్కరణ

మూడు రోజుల పాటు భాష్యోత్సవ జాతీయ సదస్సు







**ఆగస్ట్2 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో శ్రీస్వామినారాయణ సంప్రదాయ అక్షరపురుషోత్తమ మందిర ఆవిష్కరణ అలాగే మూడు రోజుల పాటు భాష్యోత్సవ జాతీయ సదస్సు నిర్వహించనున్నామని వైస్-చాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి, పేర్కొన్నారు శనివారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం కాన్ఫరన్స్ హాల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.... శ్రీ స్వామినారాయణ సంప్రదాయ అక్షరపురుషోత్తమ మందిర ఆవిష్కరణ (అబుదబిలో నిర్మించిన ప్రకారం నిర్మించిన మందిరం) మరియు విశ్వవిద్యాలయ హెరిటేజ్ ప్రాంగణంలో దర్శన రిప్లికా స్థాపన. శ్రీ స్వామినారాయణ సంప్రదాయ సంస్థలతో విశ్వవిద్యాలయం పరస్పర అవగాహనా ఒప్పందం. ప్రత్యేకించి అమెరికా, ఇగ్లండ్, అబుదబి, నేపాల్లో ఉన్నటువంటి సంస్థలతో ఎమ్.ఓ.యు మరియు అక్షరపురుషోత్తమ దర్శనంలో విశేష పరిశోధనలు. భారతీయ దార్శనిక అనుంధాన పరిషత్, స్వామినారాయణ శోధసంస్థానం, అక్షరధామ్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉత్కల పీఠం సంయుక్త ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ప్రస్థానత్రయంలో భాష్యోత్సవం అనే జాతీయ సదస్సు 03.08.25 నుండి 05.08.25 వరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. భాష్యోత్సవం అనే జాతీయ సదస్సుకు యు.జి.సి వైస్-చైర్మన్ మరియు భారతీయ దార్శనిక అనుంధాన పరిషత్ అధ్యక్షులు ప్రొ.దీపక్ కుమార్ శ్రీవాస్తవ గారు, భారతీయ దార్శనిక అనుంధాన పరిషత్ మెంబర్ సెక్రటరీ ప్రొ.సచ్చిదానందమిశ్ర ముఖ్యాతిథిలుగా విచ్చేయచున్నారు. భారత దేశంలోని విభిన్న విశ్వవిద్యాలయాల కులపతులు ఈ సదస్సుకు విచ్చేయచున్నారు. జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్యాతిథులుగా శ్రీకంచికామకోటిపీఠాధీశులు పూజ్యశ్రీ శ్రీ శ్రీ శ్రీశంకరవిజయేంద్రసరస్వతి స్వామి వారు ఆన్లైన్లో అనుగ్రహభాషణం చేయనున్నారు. మరియు శ్రీస్వామినారాయణ సంప్రదాయ శోధసంస్థానం అధ్యక్షులు పూజ్యశ్రీ సాధుశ్రీభద్రేశదాసు గారు విచ్చేయనున్నారు. అక్షరపురుషోత్తమ దర్శనంపైన చర్చించనున్నారు. జాతీయ సదస్సు సమాపన కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా ఒరిస్సా రాష్ట్ర గవర్నర్ గౌ.శ్రీ.కంభంపాటి హరిబాబు గారు మరియు ఉత్తరాఖండ్ గౌ.ముఖ్యమంత్రి శ్రీ.పుష్కర్ సింగ్ ధామి గారు విచ్చేయనున్నారు. ఎన్.ఇ.పి. 2020 అనుసరించి వివిధ పరిశోధనలు నూతన విషయాలు క్రియాన్వయనం 2025-26 విద్యాసంవత్సరం నుండి విరిగా ఇంప్లిమెంటేషన్ చెయ్యనున్నారు. అఖిల భారతీయ వైస్-చాన్సలర్స్ మీట్ లో విశ్వవిద్యాలయల్లో ఎటువంటి కార్యాచరణలు చెయ్యాలి అనే అంశంపైన భారత ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఇంప్లిమెంటేషన్ అనే విషయమై కార్యాచరణ ప్రారంభించడం జరిగింది. స్పాట్ అడ్మిషన్ విశ్వవిద్యాలయంలో ప్రాక్-శాస్త్రి, యు.జి. మరియు పి.జి సంబంధించి స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ 14.08.2025 వరకు జరుగుతుందని ఈ కోర్సుల్లో స్థానికి విద్యార్థులు ఎక్కువగా చేరేలా మీడియా మిత్రులు విశేష శ్రద్ధ కనపరచాలని వివరించారు. సంస్కృత భాషను మరింతగా స్థానికి ప్రజానీకాని అందించాలని తెలియజేశారు. విచ్చేసిన మీడియా మిత్రులకు అందరికి విశ్వవిద్యాలయం తరపున విశేష ధన్యవాదాలు తెలియపర్చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా రిజిస్ట్రార్ శ్రీ.కె.వెంకట నారాయణరావు, ఉత్కల పీఠం డైరెక్టర్ డా.జ్ఞానరంజన పండా, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ప్రొ.వి.రమేష్ బాబు, ఎ.పి.ఆర్.ఓ డా.కనపాల కుమార్ పాల్గొన్నారు.

# అన్నదాత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ
విశేషంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
నాగలి జెండాలోనే ఉంది.రైతే మా ధ్యేయం







**బాపట్ల ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతే దేశానికి అన్నం పెడతాడు. అలాంటి అన్నదాతల కష్టాన్ని తరిగించేందుకు పెట్టుబడి సాయం చాలా అవసరమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. బాపట్ల మార్కెట్ యార్డులో జరిగిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం మొదటి విడత పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించారని చెప్పారు. రైతులకు ఇచ్చిన హామీల్లో భాగంగా, ఏడాదికి 20 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తున్నామని చెప్పారు. కేంద్రం పీఎం కిసాన్ కింద ఇచ్చే 2 వేలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం 5 వేలు కలిపి, రైతుల ఖాతాల్లో 7 వేల రూపాయలు జమ చేశామని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి, 2342 కోట్ల నిధులు విడుదల చేసినట్టు తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో 18,385 మంది రైతులకు 12.39 కోట్ల రూపాయలు అందించామని వివరించారు. ఎవరైనా లబ్ధి పొందకపోతే 155251 కాల్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు.రైతుల పట్ల టీడీపీ బాధ్యతాభావం పార్టీ జెండాలో నాగలి గుర్తు పెట్టినప్పటినుంచే స్పష్టమైంది అని నరేంద్ర వర్మ గారు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో డ్రిప్ ఇరిగేషన్, యంత్ర పరికరాలు, రైతు రథాలపై మద్దతు తొలగించారని ఆరోపించారు. తాము మాత్రం 90 శాతం సబ్సిడీతో డ్రిప్, పరికరాలు అందిస్తున్నామని, కౌలు రైతులకూ 3,826 కోట్ల రుణాలు మంజూరు చేశామని తెలిపారు.ధాన్యం డబ్బుల కోసం గత ప్రభుత్వ కాలంలో రైతులు రోడ్డెక్కిన దుస్థితిని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు 48 గంటల్లోనే చెల్లింపులు, బకాయిలు చెల్లింపుగా 1,674 కోట్ల రూపాయలు చెల్లించామని అన్నారు.వానకాలం ముంచేసిన నీటి నిల్వలు ఈసారి జులై నాటికే ప్రాజెక్టులు నిండిపోవడం 18 ఏళ్లలో తొలిసారి జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని చెప్పారు.పొగాకు, మామిడి, కోకో, మిరప, టమాటో వంటివి దిగుబడి వచ్చినా ధరలు పడిపోకుండా ప్రభుత్వమే మార్కెట్లో జోక్యం చేసిందని తెలిపారు. వ్యవసాయంలో డ్రోన్‌ల వాడకం ద్వారా ఖర్చు తగ్గిస్తున్నాం అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కాబోతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఏపూరి భూపతిరావు, ఈస్ట్ బాపట్ల సొసైటీ చైర్మన్ తాత హరిచంద్ర ప్రసాద్, జమ్ములపాలెం సొసైటీ చైర్మన్ చెన్నుపాటి కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు. రైతులు, ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# ఉపాధి వేతన దారులకు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి



- 10 వ తేదీ నుండి అమలులోకి రానున్న కొత్త విధానం
- నకిలీ మస్టర్లను అరికట్టేందుకు చర్యలు
- జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు బి సుధాకర్ రావు







**పొందూరు , జ్యోతి న్యూస్ :** ఉపాధి హామీ వేతన దారులకు ఈ నెల 10 వ తేదీ నుండి ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు బి సుధాకర్ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పొందూరు , జి సిగడాం మండలాల ఫీల్డ్ అసిస్టెంట్లు ,టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల క్లస్టర్ ఏ.పి.డి కె లోకేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ అందించారు.అనంతరం జిల్లాల నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ( పి.డి ) బి సుధాకర్ రావు ఆకస్మికంగా సమావేశాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షనా తరగతుల్లో పాల్గొన్న వారితో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అవకతవలను నివారించడానికి ప్రభుత్వం ఈ విధానాన్ని టీసుకువచ్చిందన్నారు. వచ్చే నెల 10 వ తేదీ నుండి ఈ విధానం అమలులోకి రానున్నదన్నారు. ఉపాధి హామీ పథకంలో పారదర్శకతను పెంచడానికి ఈ విధానం దోహదం చేస్తుందన్నారు. ముఖ ఆధారిత హాజరు విధానము వల్ల నకిలీ మస్టర్లను అరికట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , ఫీల్డ్ అసిస్టెంట్లు , టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వసుధ పౌండేషన్ ఆధ్వర్యంలో పేద రోగులకు రూ 30 వేలు ఆర్థిక సాయం అందజేత.

**పోడూరు, ఆగస్టు2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ముగ్గురు పేదల రోగులకు వసుధ ఫౌండేషన్ రూ.30వేల ఆర్థిక సాయం అందజేసింది. కోమటితిప్ప గ్రామానికి చెందిన రేవు ఆదిలక్ష్మి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు ఆమె పరిస్థితిని తెలుసుకొని ఫౌండేషన్ తరపున ఆదిలక్ష్మికి రూ. 10 వేల ఆర్థిక సాయం మంజూరు చేశారు. అలాగే దర్భరేవు గ్రామానికి చెందిన కేతా పవిత్ర ఇటీవల హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆమెకు కూడా వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజు ఫౌండేషన్ తరపున రూ.10వేల ఆర్థికసాయం మంజూరు చేశారు. చింతపర్రు గ్రామానికి చెందిన బత్తిన రామలక్ష్మి కూడా కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం వసుధ ఫౌండేషన్ ఆమెకు రూ.10,000 ఆర్థిక సాయం మంజూరు చేసింది. పైన తెలిపిన ముగ్గురు అనారోగ్య బాధితులకు వసుధ ఫౌండేషన్ నుండి మంజూరైన రూ.10వేల చెక్కులను పాలకొల్లులో శనివారం వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యానికి గురై వైద్య ఖర్చులకు తీవ్ర అవస్థలు పడుతున్న తమకు వసుధ ఫౌండేషన్ రూ.10వేలు ఆర్థిక సాయం అందించటం ఎంతో ఊరటనిచ్చిందని



ఆనందం వ్యక్తం చేశారు. వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు నిత్యం అనేకమంది పేద రోగులకు ఆర్థిక సాయాన్ని అందిస్తూ పేద రోగుల ప్రాణాలు నిలుపుతున్నారని కృతజ్ఞతలు తెలిపారు.


## వెల్దుర్తి ప్రాజెక్టు అలుగుండు గ్రామం తల్లి వార్షికోత్సవలి.

సూపర్వైజర్ బి సరస్వతి . ఆధ్వర్యంలో



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 02 వెల్దుర్తి** తల్లిపాల వార్షికోత్సవం కార్యక్రమం జరిగింది. సూపర్వైజర్ బి సరస్వతి మేడం మాట్లాడుతూ తల్లిపాల ఆరోగ్యకరమైన మురుపాలు వెంటనే ఇవ్వాలి బిడ్డ పుట్టిన గంట లోపల తల్లిపాలు ఇవ్వాలి బిడ్డకు తల్లిపాలు ఐదు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు శేష్టం తల్లిపాలలో 90% ప్రొటీన్స్ ఉంటాయి కాబట్టి ప్రతి ఒక్కరూ పాటించాలని తెలియజేశారు .ఆధార్ ల గురించి వివరించాడు పుట్టిన వెంటనే బిడ్డ ఆధార్ తీయించాలి రేషన్ కార్డులు అప్లై చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆశ వర్కర్స్.అంగన్వాడి టీచర్ రాజేశ్వరి నాగమణి షమీనాభి రేణుక హెల్పర్స్ గ్రామంలో బాలింతలు గర్భవతులు పిల్లలు మొదలగు వారు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**సిద్ధవటం ఆగస్టు 2 (ప్రజా జ్యోతి న్యూస్ )** సిద్ధవటం మండలం మూలపల్లిలో గ్రామంలో శనివారం - అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించ దం జరిగింది అనంతరం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ జగన్మోహన్ రాజు ఆదేశాలతో "అన్నదాత సుఖీభవ" కార్యక్రమం భాగంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి గ్రామస్థులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, మూలపల్లి రాజశేఖర్ యాదవ్, చెంచయ్య నాయుడు, శ్రీనివాసులు, శంకర్, మణి, రాంప్రసాద్, జంగాలపల్లి శీను తదితరులు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి మాజీ ఎంపీపీ ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 02** వెల్దుర్తి పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ ప్రోగ్రాం లో మాజీ ఎంపీపీ ఎల్ ఈ . జ్ఞానేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి అక్బర్ బాషా తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ డిప్యూటీ తాసిల్దార్ గురు స్వామి రెడ్డి సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి న్యూస్ )** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట లో వెలసిన ప్రసన్న ఆంజనేయ స్వామి కి శనివారం శ్రావణమాసం సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ భాకరాపేట ఆంజనేయస్వామి ఎంతో మహిమగల దేవుడని ఆయనను భక్తితో ప్రార్థిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయిని భక్తుల ప్రగాఢ నమ్మకం అన్నారు శ్రావణమాసం సందర్భంగా స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరం సమర్పించారు ఆలయ అర్చకులు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

## త్రాగునీరు బోర్ తక్షణమే మరమ్మతులు

వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నెపాడు గ్రామంలో కృష్ణాపురం పల్లెలో కొంతకాలంగా త్రాగునీరు బోరు కృష్ణాపురంలో త్రాగునీరు లేకుండా నిలిచిపోయింది. కంచన శ్రీనివాసరెడ్డి స్థానిక వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి కి తెలియజేయగా తక్షణమే స్పందించి . స్టార్టర్ పెట్టా, బోరు పైపులు, వితరణ చేశారు. ప్రజలు దృష్టిలో పెట్టుకొని వెంటనే బోర్ రిపేరు చేపించారు . ఈ సందర్భంగా శీను మాట్లాడుతూ ప్రతి పల్లెలో త్రాగునీరు సమస్యలు లేకుండా అనుక్షణం ప్రతి పల్లెలో కార్యకర్తలకు ఫోన్ ద్వారా యోగక్షేమాలు, సమస్యలు, తెలుసుకుని దగ్గరుండి పర్యవేక్షించిన చేస్తూ, పేదలకు ఆర్థిక సాయం చేస్తూ పిలిస్తే పలుకుతూ ఆ నాయకుడు సేవా మరవలేము వైయస్ఆర్సీపీ గజేంద్ర రెడ్డికి కృష్ణాపురం పల్లెలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చీరల శివారెడ్డి, సునీల్, గంగయ్య, లక్ష్మన్న,, రెడ్డయ్య, ఓబుల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గార్లదిన్నె మండలంలో ఆటో ప్రమాదాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి

2రోజులు క్రింద ఆటో కింద పడ్డ 4వ తరగతి చిన్నారి

ఆటో క్రింద పడ్డ గమనించని ఆటో డ్రైవర్




**గార్లదిన్నె ప్రజా జ్యోతి ఆగస్టు 2..8..2025** గార్లదిన్నె మండలంలో ఆటో ప్రమాదాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం సింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్ఐ మహమ్మద్ గౌస్ లు కలిసి చిన్నపిల్లలు, విద్యార్థులను పాఠశాలలకు తీసుకు వెళు న్న వాహనాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. ఆటోలలో పరిమితికి మించి ఎక్కించుకోకూడదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# పాలకొల్లులో వేలాది మంది రైతులతో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన మంత్రి రామానాయుడు.

ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపిన మంత్రి.

అన్నదాత సుఖీభవ పథకం అమలకు రైతుల్లో హర్షం.

**పాలకొల్లు. ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఆగష్టు 2.** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం వేలాదిమంది రైతులతో కలిసి భారీ ట్రాక్టర్ల ర్యాలీ ని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 20వేలుకు పెంచి మొదటి విడత అమలు చేసినందుకు ర్యాలీలో పాల్గొన్న రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ర్యాలీలో నినాదాలు చేశారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి వ్యవసాయ మార్కెటింగ్ యార్డు వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవునా సాగిన ర్యాలీలో మంత్రి రామానాయుడు స్వయంగా ట్రాక్టర్ నడిపారు. ర్యాలీలో పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వేలాది మంది రైతులు ట్రాక్టర్ల పై తరలివచ్చారు. ట్రాక్టర్లను టిడిపి, జనసేన, బిజెపి జెండాలతో పాటు బెలూన్లతో ఆకర్షణీయంగా తీర్చి దిద్దారు. ర్యాలీ అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా రైతాంగానికి పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6వేలు, రాష్ట్ర ప్రభుత్వం 14వేలు కలిపి మొత్తంగా 20వేలు సాయం మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం తరపున మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అచ్చయ్య నాయుడు లకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుస్తున్నదన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికి వదిలేయడంతో రైతులు ఎన్నో కష్టాలు అనుభవించారన్నారు. నాడు వ్యవసాయ శాఖను మూత వేసి నేడు రైతులపై జగన్ ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లో రైతులకు ఆక్సిజన్ లాంటి ఇన్సూరెన్స్ ను మర్చిపోయి చెల్లించలేదన్నారు. రైతులను మర్చిపోయిన జగన్ కు రాష్ట్రాన్ని పాలించే హక్కు లేదనే గత ఎన్నికల్లో రైతులు బుద్ధి చెప్పారన్నారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను 1654 కోట్లను కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు .నాడు రైతులు పండిన ధాన్యమును అమ్ముకోవాలంటే రైస్ మిల్లుల వద్ద వారం రోజులు పడుగాపులు పడాల్సి వచ్చేదని, రైతుల ఇబ్బంది పడ్డారన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో రైతులు ధాన్యమును




నచ్చిన మిల్లుకు అమ్ముకోవడంతోపాటు 48 గంటల్లో బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఇన్పుట్ సబ్సిడీ, సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు వంటివి ఎన్నో ఎగ్గొట్టి వ్యవసాయ శాఖను మూత వేసి రైతులను గాలికి వదిలేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు క్షేమం, సంక్షేమమే ధ్యేయంగా రైతు పక్షపాతిగా పనిచేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వానికి రైతాంగం అంతా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా టీడీపీ అధ్యక్షులు మంతెన శివ రామరాజు పాల్గొనగా రైతులతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టాలి

ప్రతి పేదవాడికి ఇంటి స్థలం సాగు భూమి కై ఉద్యమించాలి
హక్కులు రావాలంటే పోరాటం చేయక తప్పదు
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా
కార్యదర్శి కా. గాలి చంద్ర

**బద్వేల్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణం ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ నందు ప్రథమ వార్షికోత్సవ సభకు బద్వేల్ మండల కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలిచంద్ర గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని గాలికి వదిలి డబల్ ఇంజన్ సర్కార్ అంటూ డబ్బాలు కొట్టుకుంటూ ఒక ఇంజన్ సర్కారు దేశాన్ని ఒక ఇంజన్ సర్కారు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టే పనిలో ఉన్నారే తప్ప ప్రయోజనం సూన్యమని పేర్కొన్నారు రాష్ట్రంలో పేదలకు ఇంటి స్థలాలు ఇల్లు కట్టిస్తామని ప్రగల్బాలు పలికినటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఆ వైపు ఎందుకు అడుగులు వేయలేదు అని ఆయన ప్రశ్నించారు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని అలాగే భూమిలేని పేదలకు కుటుంబానికి మూడు ఎకరాలు చొప్పున భూమిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో వందల ఎకరాల భూమి బడా బాబుల చేతుల్లో ఉందని కనీసం పేదవాడు రెండు సెంట్లు నివాసం ఏర్పాటు చేసుకుంటే ఆ ఏర్పాటు చేసుకున్న పేదలపై అధికారుల ద్వారా వారిపై ఒత్తిడి తెచ్చి వారిని మానసిక క్షోభకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతి పేదవాడికి ఇల్లు ఇంటి స్థలం వచ్చేంతవరకు అలుపెరుగని పోరాటాలు చేస్తుందని సిపిఐ ఎప్పటికీ ప్రజల పక్షాన పోరాటం చేయడానికి వెనకడుగు వేయదని ఆయన అన్నారు. బద్వేలు పట్టణం మరియు ఈ నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లో వందల ఎకరాల బంజరు భూమి ఉంటే ఆ






బంజరు భూములను గుర్తించి ఆయా ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు ఎందుకు ఇవ్వడం లేదోఅర్థం కాలేదు అన్నారు వందల ఎకరాల భూమిని భూకబ్జాదారులు ఆక్రమించి కంచెలు వేసుకుంటే చూస్తూ ఉంటారే తప్ప అది పేద ప్రజలకు పంచి వారి జీవన మనుగడకు సహాయ పడదామనేటువంటి ఆలోచన ఈ ప్రభుత్వాలకు ఎందుకు లేదో చెప్పాలన్నారు వాళ్ల ఓట్లతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వాలు వారిని నిరంతరం మోసం చేస్తూనే వస్తున్నాయి తప్ప వారి పక్షాన నిలబడి వారికి న్యాయం చేసినటువంటి పాపాన పోయింది లేద న్నారు. పేదలకు భూమి ఇల్లు ఇంటి స్థలాలు వచ్చేంతవరకు ఈ జిల్లాలో దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఎట్టి పరిస్థితుల్లో ఇంటి స్థలాల విషయంలో ను సాగు భూములసాధనలోను వెనక్కి తగ్గేది లేదని తెలియజేశారు. ఈ జిల్లాలో ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నిస్వార్ధంగా నిరాడంబరంగా భారత కమ్యూనిస్టు పార్టీలో చేసి మహనీయుడని ఆయనపేరు ఈ కాలనీకి పెట్టడం చాలా సంతోషకరమని అలాగే ఆయన స్ఫూర్తిని మార్గదర్శకంగా తీసుకొని ముందు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారు అంటే వ్యక్తి కాదు అని అతను శక్తి అని ఈ జిల్లాలో పేదల ప్రక్షాణ పోరాటం చేసి నిలువ నీడలేని అభాగ్యులకు అండగా నిలిచి వారి తరపున పోరాటం చేసి వారికి న్యాయం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని ఆయన కొనియాడారు. సైదాంతిక నిబద్ధతతో ఈ జిల్లాలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించినటువంటి ఘనత ఎద్దుల ఈశ్వర్ రెడ్డి గారిదన్నారు ఆ మహనీయుని పేరుకు సర్దకత ఉండాలంటే ఎద్దుల ఈశ్వర్ రెడ్డి నగర్ లోని యువత మహిళలు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన పోరాట మార్గంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుక పోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 28 వ మహాసభలు ఆగస్టు20 నుండి 25వ తారీకు వరకు జరుగుతాయని ప్రతి ఒక్కరూ ఈ మహాసభలలో పాలుపంచుకునే భాగస్వాములు కావాలని ఈ మహాసభలను జయప్రదం చేయాలని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు సానుభూతిపరులు విద్యార్థులు ఉద్యోగులుమేధావులు రైతులు రైతు కూలీలు వృత్తిదారులు కార్మికులు శ్రమజీవులు అంతా ఏకమై మహాసభలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ కామ్రేడ్ వడ్డమాను వీరశేఖర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలయ్య బద్వేల్ నియోజకవర్గం మస్తాన్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మునయ్య జిల్లా సమితి సభ్యులు నాగ దాసరి ఇమ్మానియేలు నాగరాజు సునీల్ ప్రసాద్ పడిగే వెంకటరమణ కాలనీ శాఖ కార్యదర్శి కమిటీ మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ కృషి వల్లే పెన్షన్ పెంపు ధన్యవాదాలు తెలిపిన లావణ్య .లక్ష్మి

**తాళ్లపూడి,ఆగస్టు2, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి అన్నదేవరపేట గ్రామానికి చెందిన ఆకుల. లావ ణ్య లక్ష్మి పుట్టుకతోనే పూర్తి అంగ వైకల్యం చేత మంచానికే పరిమితమై ఉండేది. ప్రభుత్వం తరపు నుండి వికలాంగులకు లకు ఇచ్చే 6000 రూపాయల పెన్షన్ మాత్రమే వచ్చేది. వేరొక రి సహాయం లేకుండా అటు ఇటు కదలలేని పరిస్థితుల్లో పూర్తి అంగవైకల్యం కలిగి ఉండడం వల్ల ప్రభుత్వం అం దించే 15 వేల రూపాయలు పెన్షన్ పొంద డం కోసం అధికా రులకు అనేకసార్లు విన్న విం చుకున్నా ఫలితంలేదు. ఈ విషయమై ఎస్సీ కమిషన్ చైర్మ న్ జవహర్ దృష్టికి వెళ్ళగా జిల్లా కలెక్టర్ మరియు సంబం ధిత అధికారులతో మాట్లాడి సుమారు సంవత్సరకాలం నుండి పట్టు వదలని విక్రమా ర్కుడిలా ఎప్పటికప్పుడు ఈ విషయంపై అధికారులతో చర్చించి పూర్తి అంగవైకల్యం గా గుర్తించి 6000రూపాయలు ఉన్న పెన్షన్ ను 15000 రూపా యలు వచ్చేలా కృషిచేసిన ఎస్సీకమిషన్ చైర్మన్ జవహర్ కి ధన్యవాదాలు తెలిపి జీవి తాంతం ఆయనకు రుణపడి ఉంటానని లక్ష్మీ లావణ్య తెలి పింది. అయితే చదువు కోవా లని కోరిక ఉన్నప్పటికీ మంచా నికే పరిమితమై ఉండటం వలన ఆమె లోని చదువు కోవాలి అన్న పట్టుదలను గుర్తించిన జవహర్ మాస్టారై పాఠాలు నేర్పి ఓపెన్ పదవ తరగతిలో పరీక్షలు రాయిం చారు. పరీక్షలో మంచి మార్కులు సంపాదించి ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి



నందుకు గాను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా అభినందించిన విషయం విధితమే

# మాంటిస్సోరి స్కూల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన శ్రీ సాయిస్ఫూర్తి హాస్పిటల్

**తాళ్లపూడి ,ఆగస్టు 2, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మాంటిస్సోరి ఇంగ్లీ ష్ మీడియం హై స్కూల్ నందు శ్రీ సాయి స్ఫూర్తి హాస్పిటల్ ఎండి. నామా. శ్రీనివాస్ గోపా లం ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వ హించారు. ఈ వైద్య శిబిరంలో ఎల్కేజీ పిల్లల దగ్గర నుండి పదవ తరగతి చదువుతున్న 900 మంది పైచిలుకు విద్యార్థి ని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన విద్యార్థినీ, విద్యా ర్థులకు ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఆహారంలో నాణ్యత లోపం కారణంగా చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు ఉండటం లేదని అనేక అనారోగ్య సమ స్యలు ఎదురవుతున్నా యని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉం డాలంటే పౌష్టికాహారంతో కూడి న ఆహారం కాల్షియం తీసుకో వాలన్నారు. అంతేకా కుండా కాచి చల్లార్చిన నీరు త్రాగాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో శ్రీ సాయి స్ఫూర్తి సీఈఓ గూడా విజయరాజు పార్ట్నర్ ఎల్. సుధీర్ కుమార్, డాక్టర్ వర్మ ఎండి పీడియాట్రిక్, డాక్టర్ మౌనిక, ఎమ్ ఎస్. ఓ. బి. జి. డాక్టర్ రామారావు ఎంబీబీఎస్ క్రిటికల్ కేర్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వ హించిన శ్రీ సాయి స్ఫూర్తి



హాస్పటల్ డాక్టర్లను మరియు సిబ్బందిని స్కూల్ ప్రిన్సిపాల్ దంపతులు ఘనంగా సత్క రించారు

## శక్తి యాప్ వినియోగంపై అవగాహన




**బాపట్ల ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరమని బాపట్ల సూర్యలంక రోడ్ లో ఉన్న హైవే ఫ్లైఓవర్ వద్ద శక్తి బృందం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో శక్తి ఉమెన్ ఎస్పై అనిత తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రసాద్ దూడి ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, పౌరులకు యాప్ వినియోగ విధానం, అత్యవసర సమయంలో అందే పోలీస్ రక్షణ వంటి అంశాలపై సమాచారం అందించారు.శక్తి యాప్ అనుకోని ప్రమాదాల్లో మహిళలకు వెంటనే రక్షణ అందించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని శక్తి బృందాధికారి అనిత తెలిపారు. ప్రతి విద్యార్థిని ఈ యాప్‌ను తమ మొబైల్‌లో నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు.అలాగే, మహిళల కోసం శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 అందుబాటులో ఉందని, వీడియో కాల్, ఫోన్ కాల్ లేదా మెసేజ్ ద్వారా సహాయం కోరితే, కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సంకేతాలు వెళ్లి, బృందాలు వెంటనే స్పందిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శక్తి బృందం సభ్యులు వేణు, ముని బాబు, జానకి, తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు నిర్వహిస్తే తగిన చర్యలు తప్పవు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** కార్పొరేట్ స్కూలు, కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు నిర్వహిస్తే తగిన చర్యలు తప్పవు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్ అన్నారు.శనివారం గుంతకల్లుకు పట్టణంలోని పలు కళాశాలలను ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరిప్రసాద్ యాదవ్ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ప్రవేట్ కార్పొరేట్ స్కూల్ మరియు కళాశాలలు స్కూల్ మరియు కాలేజీలలో ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల వివరాలను బోర్డ్ రూపంలో ప్రదర్శించకుండా ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేసిన బిల్ రిసిప్ట్ లు ఇవ్వకున్నా,కళాశాలలో టెక్స్ట్ బుక్ లు అమ్మిన కళాశాలలో ల్యాబులు లేకున్నా,ప్లే గ్రౌండ్ లేకున్నా విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా అధిక డబ్బులు కోసం వేధించిన విద్యార్థులకు వసతులు ఏర్పాటు చేయకు న్నా అలాంటి వారిపై తగిన చర్యలు తప్పవని సూచించా రు.విద్యార్థులు ఎదుర్కొంటు న్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## తోలాపి గ్రామంలో ఎరువుల కొరత

- ఇబ్బందుల్లో రైతన్నలు
- ఎరువులు పంపిణీ చేయాలని తహసీల్దార్ కు వినతిపత్రం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తోలాపి గ్రామంలో ఎరువుల కొరత తో రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ రైతులకు యూరియా 4,డి. ఏ.పి లోడు అందక వ్యవసాయానికి ఆటంకంగా మారిందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శనివారం నాడు తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటేష్ రామానుజుల కు ఎరువులను పంపిణీ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మొత్తం పల్లం భూమి 650 ఎకరాలు మెట్టు 550 ఎకరాలు విస్తీర్ణం ఉందన్నారు. మెట్టులో మొక్కజొన్న దొండ మిరప మొదలగు పంటలు పల్లంలో వారి విస్తీర్ణం సాగు చేయడం జరుగుతుందన్నారు. ఎరువులు సకాలంలో అందకపోవడంతో పంట సాగు కొరకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. సకాలంలో ఎరువులు అందించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. ఏ.సి.ఎస్ డైరెక్టర్ దుంపల సత్యం ,మాజీ ఎంపీటీసీ పప్పల అప్పల నాయుడు,పొన్నాడ రామకృష్ణ , గంగాధర్ , బొనిగి రమణ మూర్తి , పేడాడ సూర్యారావు, సువ్వారి శ్రీనివాస రావు , సువ్వారి మురళీ కృష్ణ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలంలో అగ్నిప్రమాదం

ఎమ్మెల్యే సత్య ప్రభ పరామర్శ



**అన్నవరం ఆగస్టు 2 ప్రజా జ్యోతి రిపోర్టర్** బి ఎస్ వి ప్రసాద్ ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామ దళితవాడలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆరు ఇండ్లు దగ్ధమయ్యాయి. ఆ ఇండ్లలో, నివాసముంటున్న ఆరు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నేతల సమాచారం మేరకు ఎమ్మెల్యే సత్య ప్రభ ఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. నష్టం వివరాలు అడిగి తెలుసుకున్న ఆమె, వెంటనే ప్రభుత్వం తరఫున సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు బట్టలు, వంట సామానులు, నిత్యావసర వస్తువులు మరియు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం అండగా ఉందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పాల్గొన్నారు

# ఖాదీ వస్త్రాల ప్రాముఖ్యత మరింత మెరుగుపరిచేందుకు చర్యలు

- సతీ సమేతంగా పొందూరు ఖాదీ ని సందర్శించిన కలెక్టర్
- వడుకు ప్రక్రియ పరిశీలన - నేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ - ప్రసిద్ధి గాంచిన ఖాదీ వస్త్రాలకు అంతర్జాతీయ స్థాయిలో అవార్డు ప్రకటించేందుకు పరిశీలన - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పొందూరు ఖాదీ వస్త్రాల ప్రాముఖ్యతను మరింత మెరుగు పరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శనివారం నాడు పొందూరు మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో ఉన్న ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ను,సాయి బాబా వీవర్స్ సెల్ సొసైటీ ను ఆయన సతీమణి పూజ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఖాదీ వస్త్రాలను , వడుకు ప్రక్రియను పరిశీలించారు. నేరుగా నేత కార్మికుల ఇంటికి వెళ్లి వడుకు విధానాన్ని తన సతీమణి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నేత కార్మికులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఒక్కో ప్రదేశానికి ఒక్కో ప్రాముఖ్యత ఉందని పలాస జీడిపప్పు ,మందస కోవా అలాగే పొందూరు ఖాదీ చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి గాంచిందన్నారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన వస్త్రాలను మరింత అభివృద్ధి చేసేందుకు వాటికి అంతర్జాతీయ స్థాయిలో ఒక అవార్డు ప్రకటించేందుకు పరిశీలించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు జిల్లాకు విచ్చేసే అతిథులకు ఖాదీ వస్త్రాలను బహుమతులుగా బహుకరించేందుకు తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎఫ్.కె.కె సంఘం అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్,కార్యదర్శి దండా వెంకట రమణ ,సాయి బాబా వీవర్స్ సెల్ మేనేజర్ వట్టం శ్రీనివాస రావు,పి. ఏ .సి.ఎస్ సి.ఈ. ఓ వై పాపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# రెండవ అన్నవరం నుంచి మొదటి అన్నవరానికి భక్తి ప్రవాహం



**అన్నవరం ఆగస్టు 2 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** లింగపాలెం మండలం రంగాపురం నుంచి 100 మందికి పైగా భాగవతులు అన్నవరం దేవస్థానానికి కైంకర్యార్థం పర్యటన ఏలూరు జిల్లా లింగపాలెం మండలంలోని రంగాపురంలో విరాజిల్లిన శ్రీ భూనీళాసమేత సత్యనారాయణ స్వామి ఆలయం, రెండవ అన్నవరం గా ప్రసిద్ధి చెందిన పుణ్యస్థలం. ఈ ఆలయ పరిధిలో భక్తి, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న భాగవత సదనం ఆధ్వర్యంలో సుమారు 100 మంది భాగవతులు ఇటీవల అన్నవరం శ్రీ సత్యదేవుని దర్శనార్థం వచ్చి, వివిధ కైంకర్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వారు విష్ణు సహస్రనామ పఠనం, నామసంకీర్తనం, అభాంగ గానం, కూచిపూడి నృత్య నివేదన వంటి పలు భక్తిరస ప్రదర్శనలతో దేవస్థానాన్ని పరవశింపజేశారు. గ్రామీణ ప్రాంతాలనుంచి ఇంత పెద్ద సంఖ్యలో భాగవతులు రావడం గర్వకారణమని, వారి సేవలు అభినందనీయమని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ సుబ్బారావు తెలిపారు. అతిథిగా విచ్చేసిన భాగవతులందరికీ అన్నవరం దేవస్థానం తరపున ఉచిత భోజనం, వసతి తదితర సదుపాయాలు కల్పించామని ఆయన చెప్పారు. కృతజ్ఞతగా ఆలయ ఈవో గారికి, భాగవత సదనం తరపున ఆచార్యులు తిరుక్కోవళ్ళూరి శ్రీనివాస పెరుమాళ్ చిన్న సత్కారాన్ని నిర్వహించారు.

# బళ్లారి రాఘవ జీవితం స్ఫూర్తిదాయకం

**ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్**




**బాపట్ల ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రముఖ రంగస్థల నటుడు, సామాజిక సంస్కర్త బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకొని బాపట్ల కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియ, డిప్యూటీ కలెక్టర్ నాగిరెడ్డి, తహసీల్దార్ షేక్ షాలీమా పాల్గొని రాఘవ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రాఘవ నాటకీయ ప్రతిభతో పాటు సామాజిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన కళాకారుడిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని తెలిపారు. కళను వినోదంగా కాక, మార్పుకు మాధ్యమంగా వినియోగించిన వ్యక్తిత్వం ఆయనదేనని కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# రైతుకు దన్నుగా కూటమి ప్రభుత్వం

అన్నదాత సుఖీభవా... పథకానికి శ్రీకారం...
ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏపీ సీఎం చంద్రబాబు
మాటల కాదు.. చేతల్లోనే..
సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి చూపుతున్న వైనం ...
చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**ఆగస్ట్ 2 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.., అధికారంలో కొచ్చిన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవా పథకాన్ని అమలుపరచి అన్నదాతకు దన్నుగా నిలిచిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఏ.పీ సర్కార్ కృషిని ఓ ప్రకటనలో కొనియాడారు. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవా -పీ.యం కిసాన్ పథకాన్ని ప్రారంభించడం పై హర్ష వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా-పి.యం.కిసాన్ పథకానికి శ్రీకారం చుట్టి, రైతన్నల విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని నిరూపించారని తెలిపారు. ఇది మా ప్రభుత్వ దార్శినికతకు నిదర్శనమన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా..., పెట్టుబడి నిధి కింద ఏటా మూడు విడతలుగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, రైతులను ఆదుకునే దిశగా ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్రంలోని సుమారు 46,86 లక్ష మంది అన్నదాతలకు 3,174,43 కోట్ల రూపాయలను జమ చేయడం హర్షనీయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవా పథకాన్ని ప్రారంభించి, రైతన్నల దన్నుగా నిలిచారని కొనియాడారు. మామిడి రైతుల విషయంలోనూ ఏపీ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు.., సత్ఫలితాలు ఇచ్చాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ.., రైతన్నల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు ఆయన ఈ సందర్భంగా



అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కోరి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు ఐక్యమత్యంగా ప్రజలకు చేరువ చేయాలని, వారి జీవితాలలో వెలుగులు నింపాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఏ.పి.ఎస్.పి కానిస్టేబుల్ గా పొందూరు యువకుడు

- 129 మార్కులతో విజయం సాధించిన రాయిపిల్లి రేవతి రావు
- కష్టానికి తగిన ఫలితం లభించిందని సంతోషంలో కుటుంబ సభ్యులు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఇటీవల విడులైన ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీస్ ( ఏ.పి.ఎస్.పి ) కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి పొందూరు యువకుడు ప్రతిభ కనబరిచారు. వివరాల్లోకి వెళ్తే పొందూరు మండల కేంద్రంలో తాపీ మేస్త్రీ కాలనీ లో నివాసం ఉంటున్న రాయిపిల్లి శ్రీను , వెంకటలక్ష్మి ద్వితీయ పుత్రుడు రాయిపిల్లి రేవతి రావు గతంలో ఏపి.ఎస్.పి కానిస్టేబుల్ పరీక్ష రాసి ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాల్లో విజయం సాధించాడు.కష్టపడి చదివి పరీక్షా ఫలితాల్లో 129 మార్కులు సాధించి తన సత్తా చాటుకున్నాడు. రేవతి రావు తండ్రి తాపీ మేస్త్రీ గా పనిచేస్తున్నారు. తండ్రి కష్టాన్ని గుర్తించి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని తన తండ్రి గౌరవాన్ని మరింత పెంచాలనే దృఢ సంకల్పంతో ఉద్యోగం సాధించాలని పట్టుదలతో కృషి చేశాడు.చదువుకు తగ్గ ఉద్యోగం లభించినందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రేవతి రావు విజయం పట్ల కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు , నాగవంశ కుల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు**

**కొవ్వూరు/తాళ్లపూడి ఆగస్టు 2, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లాలో లక్ష 14 వేలమంది లబ్ధిదారులు ఒక్కో రైతుకు రూ.7,000 చొప్పున మొదటి విడత సాయం జమ శనివారం ఉదయం కొవ్వూరులో జరిగిన "అన్నదా సుఖీభవ పీఎం కిసాన్ 2025-26" మొదటి విడత నిధుల జమ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నిమ్మల రామా నాయుడు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి లు పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయు డు మాట్లాడుతూ, రైతు సంక్షేమమే ప్రాధాన్యం అంటూ, ఎన్నికల హామీ ప్రకారం ప్రతి అర్హత ఉన్న రైతుకు రూ.20,0 00 పెట్టుబడి సాయం అందిం చే పథకం అమలవు తోందని తెలిపారు. మూడు విడతలుగా ఈ మొత్తం జమ చేస్తామని పేర్కొన్నారు. మొదటి విడత లో రూ.7,000 చొప్పున జిల్లా వ్యాప్తంగా లక్షా 14 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.79 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. కొవ్వూరు నియోజక వర్గంలోని 14,884 మంది రైతులకు రూ.10.41 కోట్లు విలువైన చెక్కును అందజేశారు.ఇక 201419 మధ్య వ్యవసాయ సబ్సిడీలు, పరికరాల పంపిణీ, సాయిల్ హెల్త్ కార్డులవంటి అనేక కార్యక్రమాలు చేపట్టా మని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. అప్పటి పాలనలో ఇన్‌పుట్ సబ్సిడీ రూ.20,000 నుండి రూ.16,000కి తగ్గించారని విమర్శించారు.ఆర్థికంగా కష్ట కాలంలోనూ ప్రభుత్వం రైతుల పట్ల నిబద్ధత చూపుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజే స్తామనీ, వారికీ అక్టోబర్, జన వరిలో నిధులు జమ అవుతా యని తెలిపారు ప్రాజెక్టుల మరమ్మతులకు రూ.350 కోట్లు విడుదల చేసిన విషయాన్ని తెలియజేస్తూ, ధవళేశ్వరం గేట్ల సమస్య పరిష్కారానికి, దారవ రం ముంపు సమస్యకు లిఫ్ట్ స్కీమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడ ి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పీఎం కిసాన్ కింద కేంద్రం ఇచ్చే రూ.6,000తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేరూ.14,000ను కలిపి మొత్తం రూ.20,000 మూడు విడతలుగా అందిస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు 1600 కోట్ల బకాయిలు చెల్లించకుండా ఉన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం వాటిని చెల్లించిందని పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారాన్ని కోరారు.జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి మాట్లాడుతూ, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, డ్రోన్ పంపిణీ వంటి వ్యవసాయ ఉత్పాదకతను పెంచే కార్యక్రమాలుకొనసాగుతున్నట్లు తెలిపారు. భూమిలేని కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని, వీరికి అక్టోబర్,




జనవరిలో నిధులు జమ చేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతుల కోసం వాతావరణ సమాచారం, చీడపీడల నివారణ, నేల గుణాత్మక సమాచారం వంటి అంశాలను అందించే మొబైల్ యాప్ కూడా ప్రవేశపెడు తున్నట్లు వెల్లడించారు. కోకో, ఆయిల్‌ఫామ్ రైతులకూ ప్రత్యేక చర్యలు చేపడు తున్నట్లు చెప్పారు.ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు సత్యనారాయణను మార్గద ర్శిగా ఎంపిక చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సుబ్బరాజు, ఆర్డీవో రాణి సుస్మిత, మార్కెట్ కమిటీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వ్యవసాయశాఖ అధికారి ఎస్. మాధవరావు, ప్రజాప్రతిని ధులు, సర్పంచులు తదితరు లు పాల్గొన్నారు

# డ్వాక్రా గ్రూపు సభ్యుల సమావేశంలో బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి గోపవరం తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు



**గోపవరం ఆగస్టు 2( ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీకృష్ణదేవరాయ నగర్ పరిధిలోని స్వయం సహాయక సభ్యుల గ్రూపు సమావేశం లో పాల్గొన్న బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి అలాగే గోపవరం ఎమ్మార్వో త్రిభువన్ రెడ్డి మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు సమావేశం నందు బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ గారు ఈ సమావేశానికి హాజరై సభ్యుల యొక్క అవసరాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ గారు మాట్లాడుతూ పి-4 ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమం అన్నారు. సంపద అధికంగా ఉన్న ఫ్యామిలీలు అట్టడుగునా ఉన్న ఫ్యామిలీలు కు సపోర్టుగా నిలబడటమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. అలాగే మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ డ్వాక్రా గ్రూపు ద్వారా అభివృద్ధి కావాలని కోరుకుంటున్నాను అని. అన్నారు.

# వైఎస్సార్‌సిపి నాయకురాలి కుటుంబాన్ని పరామర్శించిన మురళీ రాజు

**కాకినాడ ఆగస్టు2 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని బావురువాక గ్రామానికి చెందిన వైఎస్సార్‌సిపి సీనియర్ నాయకురాలు కోరాడ లక్ష్మి గారు కుమార్తె రమ్యశ్రీకి ఇటీవల డెలివరీ కావడంతో ఆమెను పరామర్శించేందుకు వైఎస్సార్‌సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు మరియు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు గారు దేవర్స్ హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రమ్యశ్రీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మురళీ రాజు గారు, ఆమెకు రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. పార్టీకి



వితరణగా నిలిచే కార్యకర్తలకు అండగా ఉండే దృక్పథం తమదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోలా




తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు వంటి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ముఖ్యమైన చర్యగా అన్నదాత సుఖీభవ పథకం

**ఘనంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం 2025 లో రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ముఖ్యమైన చర్యగా అన్నదాత సుఖీభవ.. పీఎం కిసాన్ పథకం ప్రవేశపెట్టిందని, వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న చిన్న మరియు సన్నకారు రైతులకు ఆర్థికంగా బలం చేకూర్చే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల లో భాగంగా ఆగస్టు 2 శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ నందు అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమం రైతులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా ప్రారంభించా రు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్,ఎమ్మెల్యే సోదరలు గుమ్మనూరు నారాయణ స్వామి,కేసీ హరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్





రాణ ప్రతాప్ హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే ఎడ్లబండి మీద ఎక్కి బీరప్ప గుడి సర్కిల్ నుండి పాతు గుంతకల్లు మీదుగా మార్కెట్ యార్డ్ వరకు రైతులతో కలిసి,ప్రజలకు రైతులకు అభివాదం చేస్తూ ర్యాలీతో మార్కెట్ యార్డ్ చేరుకున్నారు.అనంతరం అన్నదాత సుఖీభవ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన లైవ్ టెలికాస్ట్ ను వీక్షించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు చెప్పిన విదంగా రైతన్నకు అండగా నిలిచేందుకు సంవత్సరానికి 20వేల రూపాయలు కేంద్రం సహాయం కలిపి ఇచ్చి అండగా నిలుస్తున్నారు.ఇంతకుముందు ప్రభుత్వం లో సంవత్సరానికి రూ: 7500ఇచ్చారు. ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం 14000 రూపాయలు ఇస్తుంది. ఇలాంటి ముఖ్యమంత్రి ని మనం మళ్ళీ కచ్చితంగా గెలిపించుకోవాలని ఆయన రైతులకు, ప్రజలకు తెలిపారు.. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుంతకల్లు ను హంద్రీనీవా కాలవ జంక్షన్ గా చేస్తా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**హంద్రీనీవా నీటిని నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఎకరానికి అందేలా చేస్తా - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు ఆగస్టు 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు అంటేనే రైల్వే జంక్షన్ అని గుర్తుకు వస్తుందని, ఐదు సంవత్సరాలలో హంద్రీనీవా కాలువల జంక్షన్ గా చేస్తానని, హంద్రీనీవా నీటిని గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఎకరానికి అందేలా చేస్తా - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం లోని రైతు చిహ్నమైన ఎడ్లబండ్లు తో గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కెసి హరి, జనసేన మణికంఠ స్థానిక బీరప్ప గుడి నుండి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ నిర్వహించి, మార్కెట్ యార్డ్ నందు అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకాన్ని ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవ సంతోషంలో వినూత్నంగా ఎడ్లబండ్ల ఏర్పాటుచేసి నన్ను ర్యాలీగా స్వాగతించిన రైతులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నని, కేంద్రం వాటా 2000 రాష్ట్రం వాటా 5000 మొదటి విడతలో ఒక్కొక్కరికి ఏడు వేల రూపాయలు ఆగస్టు రెండున గుంతకల్లు నియోజకవర్గం లో 27,521 మంది రైతులకు 19 కోట్ల 26,40,000 వారి ఖాతాలలో జమ అవుతున్నాయి.ఆంధ్ర రాష్ట్రంలో 44 లక్షల 86 వేల మందికి గాను 3176 కోట్ల 143 లక్షలు లబ్ధి పొందుతున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలు లాంటివి దేశం లో ఏ రాష్ట్రంలోనూ లేదు. గతంలో కంటే మన కూటమి ప్రభుత్వంలో 6500 అధికంగా మొత్తం 20 వేల రూపాయలు మూడు విడుదలలో ప్రభుత్వం రైతుల మేలు కోసం చేస్తుంది. గుంతకల్లు అంటే రైల్వే జంక్షన్ గుర్తుకొస్తుంది కానీ ఈ ఐదు సంవత్సరాలలో గుంతకల్లు అంటే హంద్రీనీవా జంక్షన్ కాలువ కాల్వ గుర్తు వచ్చేలా ఎంతవరకు వీలైతే అంత వరకు రైతులకు నీరు అందజేస్తాను.పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తో పోరాడి ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో కేసులు పెట్టిన నా నియోజక వర్గం కోసం నా రైతుల కోసం ప్రతి ఎకరాకి అందేలా కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. సూపర్ సిక్స్ ఆరు పథకాలలో నేటితో నాలుగు పథకాలు అమలు. వచ్చే ఆగస్టు 15 నాటికి శ్రీ శక్తి పథకం ఉచిత బస్సు ప్రారంభించనున్నాము. కూటమి మరియు తెలుగు దేశం పార్టీ ఎప్పుడు రైతుల మంచి కోరే రైతు పక్షపాతి ప్రభుత్వం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జగన్..."సూపర్ సిక్స్" వైఫల్యం చెప్పగలిగే దమ్ము ధైర్యం ఉందా ?





**ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.**

**పోడూరు, ఆగస్టు 2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ వైఫల్యం చెందాయో చెప్పగలిగే దమ్ము ధైర్యం ఉందా అని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రశ్నించారు.పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ, ఆచంట మృత్యుంజయ సొసైటీ ఆవరణలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై యంత్రాలు అందించే కార్యక్రమాలు అన్నింటినీ తొలగిస్తే కూటమీ ప్రభుత్వం వాటిని తిరిగి పునరుద్ధరించింద న్నారు. యంత్రాలపై సబ్సిడీ ఇస్తూ రైతుకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్రం ఇచ్చిన రూ 2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 5000 కలిపి మొత్తం 7000 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామన్నారు. రెండో విడత అక్టోబర్లో కొనసాగుతుందని ఆయన వివరించారు. రైతులకు అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలు సరఫరా చేస్తూ తద్వారా లాభసాటి వ్యవసాయాన్ని రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలు అన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని పునరుద్ఘాటించారు. పింఛన్లు, తల్లికి వందనం అమలు చేశామని త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించ నున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అటు సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలందరూ ఈ ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. ఒకపక్క రాష్ట్ర రాజధాని అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగిస్తూ మరోపక్క పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి శక్తివంచన లేకుండా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోడూరు, పెనుగొండ, ఆచంట తహసీల్దార్ లు,ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, మండల టిడిపి అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, సిద్ధాంతం డిసి చైర్మన్ తమ్మినేడి ప్రసాద్, మాజీ అధ్యక్షుడు కేతా మీరయ్య, మృత్యుంజయ సొసైటీ చైర్మన్ కడలి భాస్కరరావు, మండల జనసేన అధ్యక్షుడు జవ్వాది బాలాజీ, జక్కంశెట్టి సత్యనారాయణ, బిజెపి నాయకులు సుబ్బారావు పలువురు కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం:

**బొంతు కాశి పోడూరు లో 28 మందికి కొత్త పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచి సువర్ణరాజు కార్యక్రమానికి హాజరైన కూటమి నాయకులు అధికారులు, గ్రామస్తులు**

**ప్రజాజ్యోతి, ( జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, ఆగస్టు- 2 :** పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పథకాలను అమలు చేస్తున్నారని పోడూరు టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశి విశ్వనాథ్ అన్నారు. పోడూరు పంచాయతీ సమావేశ మందిరంలో 28 మంది లబ్ధిదారులకు సర్పంచి చెట్టిబత్తుల సువర్ణరాజు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో సర్పంచి పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచి సువర్ణరాజు, ఉప సర్పంచి జయరామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల అభివృద్ధికి, ఆర్థిక ఇబ్బందులకు అండగా నిలవాలని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది అన్నారు. టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి రుద్రరాజు రమేష్ రాజు, ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బొక్క సూర్యనారాయణ, గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి కుసుమే శ్రీకాంత్, నాయకులు భాను ప్రసాద్ రాజు, రామలింగరాజు, తిప్పా సత్యనారాయణ, బండి సత్యనారాయణ, కుక్కల రామకృష్ణ, కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నిరుపేద బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత,

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి.**

**ముఖ్య అతిథులుగా కాజీ చిన్న పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి, రాజంపేట అబ్జర్వర్ భీమిలినేని చిట్టిబాబు**



**రాజంపేట ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** నేడు శనివారం రాజంపేట టిడిపి పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు కస్తూరి అనూష కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 610610 రూపాయలు చెక్కును రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అందివ్వడం జరిగినది. ఆయన మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి.సుండుపల్లి మండల బలిజ సంఘం అధ్యక్షులు గోవిందు రామయ్య సోదరుడు గోవిందు నాగయ్య మృతి



**సుండుపల్లె ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** నిన్నటి రోజున శుక్రవారం గాలివీడు నుంచి ద్విచక్ర వాహనంపై తన స్వగ్రామం వెళ్తుండగా రాయచోటి వయా టి. సుండుపల్లి రహదారిపై రాచమవాండ్లపల్లి సమీపంలో క్రోస్ నందు గుర్తు తెలియని వ్యక్తులు వాహనం ఢీకొని ప్రమాదం జరిగింది. తదనంతరం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా ఈ రోజు శనివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. టి.సుండుపల్లి మండలం రాయవరం గ్రామపంచాయతీ కావలిపల్లి వాసి చెందిన గోవిందు నాగయ్య మృతిప్రస్తుతం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నుండి మృతదేహం రాయవరం గ్రామపంచాయతీ లోని కావలిపల్లి కి తీసుకెళ్లి అక్కడ అంత్యక్రియలు నిర్వహిస్తారని వారి కుటుంబ సభ్యులు ద్వారా సమాచారం.

## జర్మనీలో నర్సుల ఉద్యోగ అవకాశాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గారు మరియు జాయింట్ కలెక్టర్ గారు



**రాయచోటి ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** ఎస్సీ, ఎస్టీ మహిళా నర్సింగ్ అభ్యర్థుల కోసం జర్మనీలో ఉద్యోగ అవకాశం కోసం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ, ఉద్యోగకల్పన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా అధికారి దాసరి నాగార్జున గారు తెలి పారు. నాగార్జున గారు మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన మహిళా నర్సింగ్ గ్రాడ్యుయేట్లకు ఉచిత శిక్షణ, జర్మనీలో ఉద్యోగ అవ కాశం కల్పించేలా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని తిరుపతి, గుంటూరు, విశాఖపట్నం కేంద్రాల్లో నిర్వహిస్తు న్నామని తెలిపారు. 35యేళ్లలోపు వయస్సు ఉండి, జీఎన్ఎం మూడు సంవత్సరాలు, బీఎస్సీ రెండేళ్లు చదివి అనుభవం కల్గిన మహిళా అభ్య ర్థులు మాత్రమే అర్హులు అన్నారు. 8 నెలల నుంచి 10 నెలలు శిక్షణా కాలం ఉంటుందని, ఆ సమయంలో ఉచిత భోజనం మరియు వసతి కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఆసక్తి గల వారు కింద తెలుపబడిన లింక్ నందు రిజిస్టర్ చేసుకోవలసినది గా తెలిపారు రిజిస్ట్రేషన్ లింక్: ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు. దాసరి నాగార్జున, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, అన్నమయ్య జిల్లా.


## వినూత్న కౌన్సిలింగ్: చెడు నడత కలిగినవారిని లైబ్రరీకు తీసుకెళ్లిన చీరాల రూరల్ పోలీసులు



**బాపట్ల ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాల రూరల్ సీఐ పి. శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై జనార్ధన్ నేతృత్వంలో చెడు నడత కలిగిన వ్యక్తుల కోసం వినూత్నంగా కౌన్సిలింగ్ చేపట్టారు. శనివారం వేటపాలెం గ్రామంలోని ప్రాచీన గ్రంథాలయాన్ని వారితో కలిసి సందర్శించి, మహానుభావుల జీవిత గాధలు వివరించారు సమాజంలో మార్పు రావాలంటే శిక్షలకంటే అవగాహన ముఖ్యమని పేర్కొన్న వారు, తమ పిల్లలకు సత్ప్రవర్తనతో మార్గదర్శకులవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రశంసించారు. లైబ్రరీని వినియోగించుకుంటూ ముగ్గురు అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనట్టు ఈ సందర్భంగా తెలిపారు.

## అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ రైతుల ఖాతాల్లో నిధులు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి

**జిల్లాలో 27.33 లక్షల రూపాయల నిధులు రైతుల ఖాతాలలో జమ - కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**చిన్నమండెం, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** చిన్నమండెం మండలం సచివాలయం -1 నందు జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రైతులకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు విడుదల రైతుల సంక్షేమంలో.. మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు ఏపీ మార్కఫెడ్ చైర్మన్లతో కలసి టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు పాల్గొని జిల్లాలోని రైతులకు 27.33 లక్షల రూపాయల ఖాతాల్లో జమ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సంక్షేమంలో.. ఇది మన మంచి ప్రభుత్వమని తెలిపారు. కార్యక్రమంలో చిన్నమండెం మండల టిడిపి నాయకులు రైతు సోదరులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

# నేడు బళ్ళారి రాఘవ గారి జయంతి..

**బళ్ళారి రాఘవ గారు, గొప్ప కళాకారుడు, సామాజిక సేవకుడు..**
**నాటక రంగానికి ప్రాణం పోసిన మహానుభావుడు**
**న్యాయం, ధర్మం, మరియు మానవత్వం వంటి ఉన్నత విలువలను, తన జీవితాంతం పాటించిన వ్యక్తి**
**జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు..**
**తెలుగు నాటక రంగ పితామహుడిగా పేరుగాంచిన బళ్లారి రాఘవ గారి జయంతి సందర్భంగా.. జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు ఘన నివాళులు అర్పించారు.**

**రాయచోటి, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బళ్ళారి రాఘవ గారి చిత్రపటానికి జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు పూల మాల వేసి, పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఈ రోజు గొప్ప కళాకారుడు, సమాజ సేవకుడు, బళ్ళారి రాఘవ గారి జయంతి. ఈ సందర్భంగా, మన జిల్లా తరపున మరియు పోలీసు శాఖ తరపున వారికి ఘన నివాళులు. బళ్ళారి రాఘవ గారు తెలుగు నాటక రంగానికి ప్రాణం పోసిన మహానుభావుడు. ఆయన కళా జీవితం, రచనలు, నాట్య ప్రదర్శనలు నాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. కేవలం ఒక నాటక కళాకారుడు మాత్రమే కాదు. ఆయన కళ ద్వారా సమాజంలో నెలకొన్న దురాచారాలను ప్రశ్నించారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేశారు. ఆయన ప్రదర్శనలు కేవలం వినోదం కోసం కాకుండా, ప్రజలలో ఆలోచనలను రేకెత్తించడానికి, నైతిక విలువలను పెంపొందించడానికి ఉపయోగపడ్డాయి. న్యాయం, ధర్మం, మరియు మానవత్వం వంటి ఉన్నత విలువలను ఆయన తన జీవితాంతం పాటించారు. బళ్లారి రాఘవ గారు తెలుగు కళా ప్రపంచంలో ఒక చెరగని ముద్ర వేశారు. ఆయన కృషి, త్యాగం యువ కళాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకం. రాఘవ గారు న్యాయవాద వృత్తిని కూడా చేపట్టారు. రంగస్థలం పట్ల ఆయనకు చిన్నతనం నుండే అపారమైన నిబద్ధత ఉండేది. 12 సంవత్సరాల వయసులోనే బళ్లారిలో షేక్స్పియర్ క్లబ్ ను స్థాపించారు. అక్కడ షేక్స్పియర్ నాటకాలలో చురుకుగా పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు. ఇది నాటక కళలను ప్రోత్సహించాలనే ఆయన దార్శనికతకు నిదర్శనం. ఆయన ప్రసిద్ధ రంగస్థలంలో "హరిచ్చంద్ర," "పాదుకా పట్టాభిషేకం," "సావిత్రి," మరియు "రామరాజు," చరిత్ర వంటి ప్రభావవంతమైన నాటకాలు ఉన్నాయి. ఇవి ప్రేక్షకులను మరియు విమర్శకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రంగస్థలంపై స్త్రీ పాత్రలను ఎల్లప్పుడూ స్త్రీలే పోషించాలని ఆయన చాలా పట్టుబట్టారు. వారి కళాత్మక విజయాలకు మించి భారత స్వాతంత్ర ఉద్యమానికి చురుకుగా సహకరించారు. సినిమా రంగంలో ఆయన ప్రవేశం కూడా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. "ద్రౌపది మానసంరక్షణ" "రైతుబిడ్డ" మరియు "చండిక" వంటి చిత్రాలలో ఆయన ముఖ్యమైన పాత్రలు పోషించారు. 1981 వ సంవత్సరంలో ఆయన జ్ఞాపకార్థం ఒక పోస్టల్ స్టాంప్ ను



కూడా విడుదల చేయడం ద్వారా ఆయన సేవలకు జాతీయ గుర్తింపు లభించింది. ఇది ఆయన జాతీయ ప్రాముఖ్యతను సూచించే అరుదైన గౌరవం కావడం విశేషం. జిల్లాలోని యువ కళాకారులందరూ బళ్లారి రాఘవ గారిని ఆదర్శంగా తీసుకొని, తెలుగు సంస్కృతిని, కళలను దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలని ఆశిస్తున్నానన్నారు. ఈ రోజు ఆయన జయంతి సందర్భంగా మనం ప్రతి ఒక్కరం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి. ఒకరికొకరు సహాయం చేసుకోవడానికి, ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతాయుతమైన పౌరుడిగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు, ఏఆర్ డిఎస్పీ. యం.శ్రీనివాసులు గారు, ఆర్ఐలు వి.జె.రామకృష్ణ, యం. పెద్దయ్య, ఇతర పోలీసు అధికారులు, డీపీఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ తో వ్యవసాయానికి సాయం

**రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**




**రాజంపేట ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** అన్నదాత సుఖీభవ పథకంతో వ్యవసాయానికి సాయం అందుతుందని, రైతును రాజు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట మండల పరిధిలోని తాళ్లపాక గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టే రైతుకు సాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు అండగా నిలవాలని ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ పథకం పిఎం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20వేల రూపాయలు చొప్పున నేడు ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రెండు వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 5000 రూపాయలు కలిపి సూపర్ సిక్స్ హామీ మేరకు నేడు రైతులకు ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో పెట్టుబడి సాయం కింద కూటమి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరిగింది, అంతేకాక రైతు బాగున్నప్పుడే దేశం బాగుంటుందని, అందుకే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వచ్చే సాయం ఉపయోగించుకుని ప్రతి రైతు పంటలు పండిస్తూ దేశానికి అన్నం పెట్టాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే సబ్సిడీలో రైతులకు ఎరువులను,వ్యవసాయ సామాగ్రి నీ అందిస్తుందని,రైతు సోదరులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు. అంతేకాకుండా వైసిపి ప్రభుత్వంలో కేంద్రం ఇచ్చే 6000 తో కలిపి 13 వేల500 రూపాయలు మాత్రమే ఆనాడు ఇచ్చేవారని తెలిపారు.

# జిల్లాలో ప్రారంభమైన "ఆపరేషన్ ట్రేస్,"

**తప్పిపోయిన బాలికలను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ ట్రేస్," పోలీసు అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ, శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు**



**రాయచోటి, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర డిజిపి శ్రీ. హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, తప్పిపోయిన బాలికలను గుర్తించి, వారిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ ట్రేస్" ప్రారంభమైందని అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ. వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ రూపంలో అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు మాట్లాడుతూ. బాలికల అపహరణలు, తప్పిపోవడాలను పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ ను చేపడుతున్నామన్నారు. జిల్లాలోని పోలీసు యంత్రాంగం పూర్తి సమన్వయంతో ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమంలో పాల్గొంటుందన్నారు. కుటుంబాల నుండి దూరమైన బాలికలను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి, తిరిగి వారి కుటుంబాల వద్దకు చేర్చడమే ఆపరేషన్ ట్రేస్ లక్ష్యం" అని ఎస్పీ గారు తెలిపారు. ఆపరేషన్ ట్రేస్ గురించి పూర్తి వివరాలు వివరించారు. ఆపరేషన్ ట్రేస్ కార్యక్రమానికి సంబంధించి ఆగస్టు నెల ఒకటి, రెండవ తారీఖుల్లో డేటా కలెక్షన్ కోసం సబ్- డివిజన్ స్థాయిలో టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఆగష్టు నెలలో 3వ తేదీ నుంచి, 10వ తేదీ వరకు ఎన్జీవోలు, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న షెల్టర్స్ తనిఖీ చేయడం. సంబంధిత ఎఫ్ఐఆర్ లను రీ వెరిఫికేషన్ చేయడం, అందులో భాగంగా టెక్నాలజీని ఉపయోగించడం. ఫేస్ రికగ్నిజేషన్, డీఎన్ఏ టెస్ట్, ఆధార్ ద్వారా వయస్సుకు సంబంధించిన సమాచారం సేకరించడం. సంబంధిత కుటుంబ సభ్యులతో మాట్లాడటం. ఆగష్టు నెలలో 11వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రైల్వేస్టేషనలలో, బస్టాండ్లలో, ప్రార్ధనా స్థలాల్లో మరియు రెడ్ లైట్ ఏరియాలలో ప్రత్యేక తనిఖీల ద్వారా తప్పిపోయిన బాలికలను గుర్తించడం మరియు ప్రజల యొక్క భాగస్వామ్యంతో "ఫైండ్ హెర్" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. శక్తి యాప్ లో "రిపోర్టు మిస్సింగ్ చిల్డ్రన్" అనే ఫీచర్ ద్వారా తప్పిపోయిన పిల్లల కోసం ఫిర్యాదు చేయవచ్చు మరియు ఆపద సమయంలో సహాయం కోసం బటన్ నొక్కిన వెంటనే పోలీసులు తక్షణమే స్పంధించి సహాయం చేయగలరన్నారు. తప్పిపోయిన పిల్లలకు సంభంధించిన సమాచారాన్ని 112 నెంబర్ కి ఫోన్ చెయ్యడం ద్వారా లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి, ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్ 181కి మరియు శక్తి వాట్సప్ నెంబర్ 7993485111కు సమాచారం ఇవ్వడం ద్వారా సహాయం పొందగలరన్నారు. జిల్లాలో ప్రతి సబ్ డివిజన్ పరిధిలో మహిళల రక్షణకై శక్తి టీమ్ లు పని చేస్తున్నాయన్నారు. ఈ టీమ్ లు బహిరంగ ప్రదేశాలలో ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిల భరతం పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓన్ స్టాప్ సెంటర్ లు బాధిత మహిళలకు మరియు బాలికలకు అన్ని విధాలుగా సహాయం చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి స్కూల్ నందు గల క్లాస్ రూమ్ నుండి 5గురు బాలికలను శక్తి వారియర్స్ గ్రూప్ గా ఏర్పాటు చేసి, వారికి శక్తి టీమ్స్ ద్వారా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి బాలికలకు తెలియజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో తప్పిపోయిన బాలికల కోసం పోలీసులతోపాటు, ఎన్జీవోలు ప్రజాసంఘాలు పాల్గొని సహకారం అందించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటి ప్రాధాన్యతగా "ఆపరేషన్ ట్రేస్" ను పోలీసు స్టేషన్ల ద్వారా నిర్వహించాలని ఆదేశాలు జారీచేశారు. ముఖ్యంగా బాలికలను అక్రమ రవాణా చేసే ముఠాల నుంచి రక్షించి, వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచడమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి ప్రజలందరి సహకారం కూడా ఎంతో అవసరమని వారు కోరారు. ఏదైనా అనుమానాస్పద కేసులను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**నాన్ బెయిల్ బుల్ వారెంట్లు కలిగి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలు అరెస్టు.**

జిల్లాలో నాన్ బెయిలబుల్ వారెంట్లు కలిగి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలపై ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి సారించి పలు సూచనల ద్వారా జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులను అప్రమత్తం చేసి ప్రత్యేక డ్రైవ్ ద్వారా 150 కి పైగా నాన్ బెయిలబుల్ వారెంట్ల దార్లను అరెస్టు చేసి మరియు కోర్టులో లొంగిపోయే విధంగా చేయడం జరిగింది. ఇందులో పాలుపంచుకున్న పోలీసు అధికారులను ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ. యం.వెంకటాద్రి గారు పాల్గొన్నారు.

## ఎల్ వో సి పత్రాన్ని బాధితులకు అందించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు




**రాయచోటి ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం పాలన్న గారి పల్లి చెందిన వై. రామచంద్రారెడ్డి గారు అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్స కొరకు ఎల్ఓసి పత్రాన్ని ఇప్పించమని గౌరవ మంత్రివర్యులను కోరుకున్నారు వారి సమస్యను విన్న మంత్రివర్యులు తక్షణం వారి చికిత్సకు కావలసిన ఎల్ఓసి పత్రాన్ని మంజూరు చేశారు ఈ పత్రాన్ని సదరు బాధితుడికి వారి గ్రామ నాయకుల సమక్షంలో అందించడం జరిగినది....

## 17 గంటల్లో బాలుడి కిడ్నాప్ కేసును ఛేదించిన రేపల్లె పోలీసులు




**బాపట్ల ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రేపల్లె పట్టణంలో జరిగిన 4 ఏళ్ల బాలుడి కిడ్నాప్ కేసును బాపట్ల జిల్లా పోలీసులు సాంకేతిక ప్రజ్ఞానాన్ని వినియోగించుకొని 17 గంటల్లో ఛేదించిచారు. బాలుడిని సురక్షితంగా తల్లి చెంతకు చేర్చారు. విజయవాడ బస్టాండ్ లో నిందితుడిని అరెస్టు చేశారు. భార్య భర్తల మధ్య విభేదాలు రావడంతో ఫిర్యాదుదారిణి ఉప్పల శ్రీలక్ష్మి ఆమె కుమారుడు భాను సిద్ధార్థను (4)తో వేరుగా ఉంటుంది. ఈ క్రమంలో ముమ్మలనేని చరణ్ అనే వ్యక్తి ఆమెను తనతో కలిసి ఉండవలసిందిగా ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతో ఆమె కుమారుడిని బలవంతంగా కిడ్నాప్ చేసుకుని తీసుకువెళ్లినాడు. శుక్రవారం సాయంత్రం భాను సిద్ధార్థ భాష్యం పాఠశాల నుంచి ఆటోలో వస్తుండగా చరణ్ ఆటోను అడ్డగించి బలవంతంగా బాలుడిని కిడ్నాప్ చేశాడు. విషయం తెలుసుకున్న తల్లికి భయాందోళనలు కలగడంతో రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును నిమిషం కూడా ఆలస్యం చేయకుండా దర్యాప్తు ప్రారంభించి, ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు నేతృత్వంలో రంగంలోకి దిగిన బృందాలు సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, సీసీ కెమెరాలు పరిశీలించి, నిందితుడి కదలికలను గుర్తించాయి. చివరకు విజయవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితుడిని అరెస్టు చేసి, బాలుడిని తల్లికి క్షేమంగా అప్పగించారు. వేగవంతంగా స్పందించి బాలుడి కిడ్నాప్ కేసులో కేవలం 17 గంటలలోనే చేదించిన రేపల్లె పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు.

## గీతాంజలి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో లంచాలు ఆపేవారు లేరా



**కడప వైయస్సార్ జిల్లా ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** కడప నగరం మరియాపురం దగ్గర ఉన్న గీతాంజలి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంకా ఉన్నత చదువులు చదివేందుకు సర్టిఫికెట్స్ అడిగితే 10000 లంచం ఇస్తేనే మీ సర్టిఫికెట్స్ ఇస్తాను లేదంటే లేదు.. అంటున్న కాలేజ్ చైర్మన్. పేదవారు సార్ కనికరించండి అంత (లంచం) డబ్బు ఇవ్వలేము అంటున్న కూడా పేద విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను అవమానపరుస్తూ బయటకు వెళ్ళండి అంటూ దుర్భాషలాడుతూన్న కాలేజీ చైర్మన్ కే.నబి రసూల్ చట్టాలు ఇంత పకడ్బందీగా ఉన్నా కూడా లంచాలు ఇంత బహిర్గతంగా అడుగుతున్నారంటే చట్టాలంటే అంత చులకనగా చూస్తున్నారు అర్థం అవుతుంది. కాలేజీ ముందు పేద విద్యార్థులు ఉదయం నుంచి అన్నం నీళ్లు లేక నిరసన చేస్తున్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి ఎలాంటి లంచం లేకుండా విద్యార్థులకు ఇవ్వవలసిన సర్టిఫికెట్లు ఇచ్చి న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


## అభివృద్ధిపై దృష్టి సారించండి:

**బాపట్ల కాంగ్రెస్ ఇంచార్జి గంటా అంజిబాబు**



**బాపట్ల ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి సమస్యలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇంచార్జి గంటా అంజిబాబు హితవు పలికారు. శనివారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బాపట్ల మెడికల్ కాలేజ్, డి.యం.పల్లి కళ్యాణమండపం, టూరిజం అభివృద్ధి కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైందని, ప్రజల సమస్యలపై పోరాడేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా త్వరలో కాంగ్రెస్ పార్టీ కొత్త కమిటీలు ఏర్పాటు చేసి పర్యటనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్, జోగి సురేష్, శీలం సాగర్, బక్క రోశయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ రాష్ట్ర పబ్లిక్ సిటి వింగ్ జాయింట్ సెక్రటరీగా బత్తల వెంకటరమణ



**రామాపురం ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి బత్తల వెంకటరమణని వైస్సార్సీపీ స్టేట్ పబ్లిక్ సిటి వింగ్ జాయింట్ సెక్రటరీగా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, జననేత వైస్ జగన్ మెహన్ రెడ్డి ఆదేశాల మేరకునియమించారు. బత్తల వెంకటరమణ స్థానికంగా గత 10 సంవత్సరాల నుండి క్షేత్రస్థాయిలో పార్టీ విజయానికి, విధి విధానాలకు కృషి చేస్తూ క్రమశిక్షణ గల వైఎస్ఆర్సిపి సభ్యుడిగా, సేవలు అందించినందుకు పార్టీ ఆదేశాల మేరకు ఆర్.ఎం.పి బత్తల వెంకటరమణ కి నియామక ఉత్తర్వులు అందించడం జరిగింది. నాపై ఉంచిన నమ్మకంతో నాకు ఈ అవకాశాన్ని కల్పించిన స్థానిక మాజీ ఎమ్మెల్యే అన్నమయ్య జిల్లా ప్రదాత, రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి గౌరవ గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులైన సుగువాసి బాలసుబ్రమణ్యం, హిందూపురం అబ్జర్వర్ వైఎస్ఆర్సిపి రెడ్డప్ప గారి రమేష్ రెడ్డి గారికి, నల్లగుట్టపల్లి సర్పంచ్ అయోధ్య పురం నాగభూషన్ రెడ్డి,యువ నాయుకులు అయోధ్యపురం పవన్ కుమార్ రెడ్డి (చందు)గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ... వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రజల సమస్య లను ప్రస్తావిస్తానని ప్రజలను చైతన్య పరుస్తానని అవినీతి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని ముఖ్యంగా స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మన అధినేత గౌరవ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయడానికి పనిచేస్తానని జై వైఎస్ఆర్సిపి జై వైఎస్ఆర్సిపి మాట తప్పని మడమ తిప్పని ఆర్ఎంపి బత్తల వెంకటరమణ వైఎస్ఆర్సిపి రాష్ట్ర బ్లిక్ సిటీ వింగ్ జాయింట్ సెక్రెటరీ.

# ఆక్వా రైతులపై ట్రంపు సుంకాల పిడుగు.

**తక్షణమే ఏపీ ప్రభుత్వం స్పందించాలి.**
**ఆక్వారైతు సంఘ అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజ్ డిమాండ్**

**పాలకొల్లు ఆగస్టు 2 ప్రజాజ్యోతి ప్రతినిధి :** అమెరికా అధ్యక్షుడు ట్రంపు సుంకాల పిడుగు ఆక్వా రైతుల పై పడిందని,తక్షణమే ఏపీ ప్రభుత్వం స్పందించి ఆక్వా రైతులను ఆదుకోవాలని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు డిమాండ్ చేశారు.పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు.ట్రంపు సుంకాల పెంపు ఇంకా అమలు కాకుండానే కిలోకి 50 రూపాయల వరకు తగ్గించి ప్రాసెసింగ్ ప్లాంట్ వారు కొంటున్నారని,దీనివల్ల రైతులకు రూ.లక్షల్లో నష్టం ఏర్పడి ఆక్వా సాగు చేయలేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.25% ట్రంప్ సుంకాలు వేస్తే 25% ధర పెంచి అమెరికాకు ఎగుమతి చేసుకోవాలి కానీ రైతుకు ధర తగ్గించడం ఏంటని ప్రశ్నించారు.అలాగని యూకే,చైనా కూడా ధరలు తగ్గించలేదని గుర్తు చేశారు.

**ప్రభుత్వం కమిటీ వేయాలి:**
ఆక్వా రైతు సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తమ సంఘ నాయకులతో పాటు,అధికారులు, వ్యవసాయ శాఖ తో కూడిన కమిటీని వేసి రొయ్యల ధర తగ్గించకుండా చూడాలని, అలాగే మేత ధరలు తగ్గించాలని, విద్యుత్ ఛార్జీలు రాయితీ నాన్ ఆక్వా జోన్ వారికి కూడా వర్తింపజేయాలని కోరారు.అలాగే వరి సాగు మాదిరిగా కాలువలు కట్టేసే సమయంలో ఆక్వా పంటకు కూడా విరామం ప్రకటించి,దిగుబడి పెరిగేలా,వైరస్ బారిన పడకుండా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని గాంధీ భగవాన్ రాజు కోరారు.కావున రాష్ట్ర ప్రభుత్వానికి విదేశీ మార్గద్రవ్యం తెచ్చిపెట్టే ఆక్వా సాగు రైతులను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ఆదుకోవాలని గాంధీ భగవాన్ రాజు కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు బోనం వెంకట నరసయ్య, అంగర ప్రసాద్, డి సోమేశ్వర రాజు, తదితరులుఉన్నారు.



**ఆక్వా రైతులతో పరిస్థితులపై సమీక్ష సమావేశం::**
ట్రంపు సుంకాల పెంపు నేపథ్యంలో ప్రాసెసింగ్ ప్లాంట్ యజమానులు రొయ్యల ధరలను కిలోకి 50 రూపాయల తగ్గించి కొనుగోలు చేయడంపై రైతులతో కలిసి జై భారత్ క్షీరా రామ రైతు సంఘం అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు రైతులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.తాజా పరిస్థితులు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు సలహాలు సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో నరసాపురం, పాలకొల్లు,ఆచంట నియోజకవర్గంల రైతులు పాల్గొని ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాట్లాడారు.

# మహిళల రక్షణే షీటీమ్ ముఖ్య ఉద్దేశం

**సిద్దిపేట :** మహిళల రక్షణకు పెద్దపీట ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తాంమహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్ లలో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా షీటీమ్ బృందాలు..బాలికలు, మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లేర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి.సిద్దిపేట జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు సిబ్బంది 7/2025, జులై నెలలో వివిధ ప్రదేశాలలో కాలేజీలలో నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు: సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసాజిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా.ఈవిటీజర్స్ 43 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి, 43 ఈ పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.హాట్స్పాట్ 50,షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 315 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 64 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయడం జరుగుతుంది.సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో ప్రైవేట్ స్కూల్, ప్రైవేట్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్



మాట్లాడుతూ. మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 ఫోన్ చేయాలని సూచించారు.ఫోక్సో, లైంగిక వేధింపులకు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్ధిపేట భరోసా సెంటర్.మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహయ సహకారాలను అందిస్తుంది.భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098, డయల్ 100, నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో, గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు జులై నెలలో 28 ఫిర్యాదులు వచ్చాయి వాటిలో నుండి భార్యాభర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 22,కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు

# రాజకీయ లబ్ధి కోసమే 'ఆపరేషన్ సింధూర్'

**తమ్మినేని వీరభద్రం**




**కొత్తగూడెం :** ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌పై చేసిన దాడిని బీజేపీ తన రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటుందని, పెహల్గాం దాడిలో పాల్గొన్న వాళ్లలో ఎంత మంది పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపారో కేంద్ర ప్రభుత్వం చెప్పలేకపోతుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ పై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్రం వద్ద సరైన సమాధానం లేదన్నారు. ప్రధాని మోదీ తన అనుకూల మీడియాతో ప్రపంచానికి అబద్ధాలు వల్లెవేశారని కానీ అంతర్జాతీయ ఛానెళ్లు భారత ప్రభుత్వ మీడియాను అవహేళన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ హిందూ ? ముస్లింలను రెచ్చగొడుతూ వక్ర బుద్ధిని చూపిస్తున్నాయని దుయ్యబట్టారు. భారత్ ? పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రచారం చేసుకుంటుంటే అది నిజామా? అబద్ధమా? అని విపక్ష సభ్యులు అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఇది మోదీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగాట్రంప్ మోదీకి మిత్రుడైనప్పటికీ 25 శాతం టారిఫ్ వేయడంలో వెనుకంజ వేయడం లేదన్నారు. ప్రస్తుతం బ్రిటన్‌తో జీరో టారిఫ్ తో మోదీ ఒప్పందం చేసుకున్నారని, ఇది భవిష్యత్‌లో వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, వస్తువులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీహార్‌లో ఓటర్ల తొలగింపు పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని, ఈసీ, బీజేపీ వ్యవహరిస్తున్న తీరును సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్ ఓట్లను తగ్గించడమే లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యారని, ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిందేనన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రస్తుతం ఒంటరిగా వెళ్లే ఆలోచనలో ఉన్నామని, అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యత తీసుకోవాలిసీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారని, ఏపీలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తీసుకురావడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత ప్లాన్‌తో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ తో భద్రాచలం కు తీవ్ర ముప్పు పొంచిఉందని, భద్రాద్రి దేవాలయం కాపాడే బాధ్యత తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని నిజమైన అర్హులకే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై బీజేపీ దృష్టి సారించి అమలు పరిచే విధంగా కేంద్రంపై బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఒత్తిడి తేవాలన్నారు.సీతారామ ప్రాజెక్ట్ కు జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఇప్పటికీ నాలుగు సార్లు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని ఎద్దేవా చేశారు. పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్ట్ నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా రైతులతో కలిసి అవసరమైతే ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవి కుమార్, జిల్లా కార్యదర్శి మెచ్చ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు యలమంచిలి రవికుమార్, అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, ఏ జే రమేశ్, ఎం.జ్యోతి, కారం పుల్లయ్య, ఎం బీ.నర్సారెడ్డి, లక్కి బాలరాజు పాల్గొన్నారు.

## భారీగా రేషన్ బియ్యం పట్టివేత

**సుమారు రెండు టన్నుల బియ్యాన్ని తరలిస్తున్న వాహనం స్వాధీనం**
**కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తాడేపల్లిగూడెం పట్టణ ఎస్సై నాగరాజు**
**అసలైన సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోదూరు, ఆగస్టు- 2 :** పేదల ఆకలి తీర్చే ఉచిత రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు అందించే నిత్యవసర సరకులు అక్రమ క్రియలకు గురై అనేక చేతులు దాటడం పరిపాటిగా మారింది. ప్రభుత్వం ఈ అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేందుకు ఎన్ని చర్యలు తీసుకున్నా నియంత్రించ లేకపోవడం గమనార్హం. రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం పేదల నుంచి అయినా కాడికి కొనుగోలు చేసి లాభాలను ఆర్జిస్తున్నారు. అందించే బియ్యం సన్న బియ్యం కాకపోవడంతో విద్య అమ్మి వాటికి బదులుగా సన్నబియ్యాన్ని కొనుగోలు చేసుకోవడం అక్రమార్కులకు మంచి అవకాశం గా మారింది. ఇందుకు ఉదాహరణ శనివారం రాత్రి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో పట్టణ ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు బృందం జరిపిన దాడుల్లో పట్టుకున్న సుమారు రెండు టన్నుల రేషన్ బియ్యం. బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని ఎస్ఏ నాగరాజు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అసలైన సూత్రధారులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తేనే కానీ ఇటువంటి ఘటనలు పునరావృతం కావని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజంపేట మండల పరిధిలోని బోయినపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

**ఇసుకపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆటోను ఢీకొన్న లారీ ఒకరు అక్కడికక్కడే మృతి**
**ఆరు మందికి తీవ్రగాయాలు**



**రాజంపేట ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** ఓబులవారిపల్లి గ్రామానికి చెందిన వారిని సమాచారం విషయాన్ని తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఎడిషన్ ఎస్పి అడిషనల్ ఎస్పీ వాహనంలో గాయపడ్డ వారినిరాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.ఆటోను ఢీకొని పరారవుతున్న లారీని అదుపులోకి తీసుకున్న పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జన జాతరలా మారిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండ





**బాపట్ల ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామంలో నిర్వహించిన బాబు షూరిటీ,మోసం గ్యారంటీ రచ్చబండ కార్యక్రమం ప్రజలతో కిటకిటలాడింది. వందలాది మంది గ్రామస్తులు, రైతులు, మహిళలు, యువత ఈ కార్యక్రమానికి హాజరై ప్రభుత్వంపై తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడిన కోన రఘుపతి, చంద్రబాబు హామీలన్నీ మోసాలుగా మిగిలాయని, ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచి, ఇప్పుడు వారిని మోసగించే పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. పింఛన్లు, హామీ చేసిన ఉద్యోగాల భరోసా, డ్వాక్రా రుణ మాఫీ వంటి అంశాల్లో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు.రచ్చబండలో పాల్గొన్న మహిళలు, కార్మికులు, రోజువారీ కూలీలు తమ సమస్యలను గళమెత్తి వెల్లడించారు. గ్రామస్థాయిలో బేసిక్ సదుపాయాలు లేక పోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా యోగ పోటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** సిద్దిపేట పట్టణం లో విపంచి కళానిలయం లో జరిగిన మహిళా యోగ పోటీ కార్యక్రమమం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతుకరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులను తెచ్చింది. మన రోజూవారి దినచర్యలో మార్పు ఉండాలి, ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని కరోనా ప్రపంచానికి నేర్పించింది. అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియంలు కట్టడం కాదు ప్రజల జీవన ప్రమాణాలు మారాలి. ఆరోగ్య సిద్ధిపేటే..అభివృద్ధి సిద్ధిపేట ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అది అభివృద్ధి ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమే. పెద్దలు ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు. లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోండి. పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసారు. ఆన్లైన్ గేమ్స్ మొదలు పెట్టారు. ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇవ్వడం పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదు.యోగా మనలో మానసిక ఒత్తిడిని దూరం చేస్తుంది యోగా చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని, మన శరీరాన్ని బాగా ఉంచుకోవచ్చు మంచం మీద పడ్డాక ఎంత బాధ పడ్డా ఎం కాదు అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలి ప్రతిరోజూ అవుట్ డోర్స్ గేమ్స్ ఆడాలి.జంక్ ఫుడ్ తినవద్దు మితమైన ఆహారం అమితమైన ఆరోగ్యం వాకింగ్ యోగా లాంటివి అవసరం పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా అవసరం కాబట్టి గేమ్స్ లాంటివి ఆడించాలి. జీవితంలో ఒడిదొడుకులు నేర్చుకుంటారు యోగా, గేమ్స్ వల్ల ఓటమిని జీర్ణించుకునే శక్తి వస్తుంది ఆన్ లైన్స్ గేమ్స్ ఆడకండి. సిద్ధిపేట ఈరోజు జాతీయ స్థాయిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన వారిని అభినందిస్తున్నాను మీకు నా సహకారం ఎల్లపుడూ ఉంటుందిఎందుకంటె ఆరోగ్యం ఉంటె అందరూ బాగుంటారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com